
www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00



బీచ్‌లో సేదతీరిన టీమిండియా ఆటగాళ్లు

8 లో..

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి :2 | సంచిక : 5 | మంగళవారం | 18 జూన్ 2024




# బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం

## 15 మంది మృతి, 60 మందికి తీవ్రగాయాలు

### కంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనక నుంచి ఢీకొట్టిన గూడ్స్ రైలు

- ఒకే ట్రాక్‌పైకి రెండు రైళ్లు రావడంతోనే ఘటన
- గాల్లోకి లేచిన బోగీ, పట్టాలు తప్పిన ఎక్స్ ప్రెస్ రైలు
- గూడ్స్ రైలు లోకో పైలట్ తప్పిదంతోనే ప్రమాదం
- ఘటనాస్థలానికి సీఎం మమత బెనర్జీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ప్రకటన
- ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతి
- సహాయక చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ కార్యకర్తలకు రాహుల్ గాంధీ ట్వీట్

**కోల్‌కతా, జూన్ 17 :** పశ్చిమ బెంగాల్లోని రంగపనీర్ స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి వేగంగా వచ్చిన గూడ్స్ రైలు ఢీకొట్టింది. దీంతో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలు వెనుక మూడు బోగీలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులు మృతి చెందగా, 60 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సీల్దాకు వెళ్తున్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ సిలిగురి దాటిన తర్వాత రంగ్‌పనీర్ స్టేషన్ సవిరీపంలో ప్రమాదానికి గురైందని చెబుతున్నారు. ఈ ప్రమాదంలో రైలు వెనుక భాగంలో ఉన్న మూడు బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో రెండు ప్రయాణీకుల బోగీలు, ఒక పార్శిల్ బోగీ దెబ్బతిన్నట్లు రైల్వేశాఖ నుంచి సమాచారం అందింది. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా, క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకెళ్లారు. రెస్క్యూ టీమ్‌లు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో ఆ ప్రాంతంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న

మిగతా 2 లో



# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్

- వారికిచ్చిన హామీలను అమలు చేయాలి
- బీఆర్‌ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ డిమాండ్

**ఖైరతాబాద్, ప్రజానావ:** కాంగ్రెస్ మోసం చేసిందని నిరుద్యోగ యువత ఆందోళన చేస్తోందని, యువతను రెచ్చగొట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన హైదరాబాద్‌లో విరీడియాతో మాట్లాడుతూ.. బేషజాలకు వెళ్లకుండా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సూచించారు. గ్రూప్ 1లో వన్ ఈస్ట్ హండ్రెడ్ చొప్పున మెయిన్స్‌కు అవకాశం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఆ మాట ఎందుకు తప్పారని ప్రశ్నించారు. గ్రూప్ టూకు మరో 2 వేలు, గ్రూప్ త్రీకి మరో 3 వేల ఉద్యోగాలు జోడిరచి పరీక్షలు

మిగతా 2 లో

# కటాఫ్ డేట్ 2023 డిసెంబర్ 9


### రైతు రుణమాఫీకి ప్రభుత్వ నిర్ణయం?



**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** రైతు రుణమాఫీపై కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు అవసరమైన ప్రణాళికలను వేగంగా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నిధుల సవిరీకరణకు చర్యలు ప్రారంభించగా.. తాజాగా కటాఫ్ చర్యలపైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు రుణాలు తీసుకున్న రైతులకు రూ. 2 లక్షల చొప్పున మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వాసనీయంగా తెలిసింది. ఈ కటాఫ్ చర్య ప్రకారం రుణమాఫీకి దాదాపు రూ. 35వేల కోట్ల మేర నిధులు అవసరమవుతాయని కూడా అంచనాకు వచ్చినట్లు సమాచారం.

## ప్రశాంతంగా బక్రీద్ ప్రార్థనలు

- భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు
- పలుచోట్ల గోవులను అడ్డుకున్న హిందూ సంఘాలు
- పాతబస్తీలో గోవులను కొనుగోలు చేసిన నేతలు



2 లో..

## యువకుడిని బలితీసున్న ఆన్‌లైన్ బెట్టింగ్

## గర్భిణికి ఆర్టీసీ సిబ్బంది కాన్పు

2 లో..

అభినందించిన సీఎం రేవంత్



## హైదరాబాద్‌లో భారీ వర్షం

ఈదురుగాలులతో భారీ వృక్షం నేలమట్టం

2 లో..



## ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం

2 లో..

త్వరలోనే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం : మంత్రి శ్రీధర్ బాబు

## ఖైరతాబాద్ గణేశుడి ప్రతిష్ఠకు అంకురార్పణ

2 లో..

కర్రపూజతో ప్రారంభించిన ఎమ్మెల్యే దానం నాగేందర్

# బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

భావిస్తున్నారు. రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్‌ఎఫ్‌ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. రైల్వే, ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.



### రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

పశ్చిమ బెంగాల్‌లో సోమవారం ఉదయాన్నే ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు రైళ్లు ఢీ కొన్న ఘటనలో మృతుల సంఖ్య 15కి చేరింది. దాదాపు 60 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'డార్జిలింగ్‌లో జరిగిన రైలు ప్రమాదంలో పలువురు మరణించిన వార్త బాధ కలిగించింది.మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని రాష్ట్రపతి ఎక్స్‌లో పేర్కొన్నారు. రైలు ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ సైతం విచారం వ్యక్తం చేశారు. 'బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదం బాధాకరం. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి' అని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి 2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గాయపడిన వారికి రూ.50వేలు ఇస్తామని పీఎంఓ తెలిపింది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సెల్దాకు బయల్దేరిన కాంచన్ జంగా ఎక్స్‌ప్రెస్ రైలును న్యూజల్‌పాయ్ గుడి జంక్షన్ సవిరీపంలోని రంగపాని స్టేషన్ వద్దకు రాగానే అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు బోగీలు చెల్లాచెదురయ్యాయి. పరిస్థితిని సీఎం మమతా బెనర్జీ సవిరీక్షించారు. బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

కాగా.. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఇంకా పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.




# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షకు.. పరీక్షకు మధ్య కనీసం రెండు నెలల వ్యవధి ఉండాలని, అధికారంలోకి వచ్చి ఆరు నెలల్కైనా జాబ్ క్యాలండర్ ఎందుకు ఇవ్వలేదని హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ఏమైందని నిలదీశారు. డీఎస్సీని11వేలకే ఎందుకు పరిమితం చేశారన్నారు. వచ్చే ఆరు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ పూర్తి చేయాలని, కోదండరామ్ కూడా పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కోదండరామ్ భాధ్యత తీసుకుని గౌరవం నిలుపుకోవాలని, విద్యార్థుల పక్షాన ప్రజా పోరాటానికి శ్రీకారం చుడతామని హరీష్ రావు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతి, యువకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. నిరుద్యోగులకు ఇచ్చిన హావిరీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హావిరీ ప్రకారం ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ జాడ పత్తా లేదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రూప్ పోస్టులు పెంచాలని కోరారు, ఇప్పుడు గ్రూప్ విద్యార్థులు పోస్టులు పెంచాలని కోరితే స్పందించడం లేదన్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో పాస్ అయిన విద్యార్థులకు 1:50 కాకుండా 1:100 చొప్పున మెయిన్స్ ఎగ్జామ్‌కు అవకాశమివ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. తద్వారా ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు మేలు జరుగుతుందని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 1:100 విధానం అమలు చేస్తామని విద్యార్థులకు హావిరీ ఇచ్చారని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ సాక్షిగా చెప్పారని గుర్తుచేశారు. ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హావిరీలు ఏమయ్యాయని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం యుతను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీయాలని అభ్యర్థులు బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చి వినతిపత్రం ఇచ్చారని చెప్పారు. గ్రూప్స్ పరీక్షలకు మధ్య వ్యవధి ఉండాలని అభ్యర్థులు కోరుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వచ్చి ఆరు నెలలయిందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని విమర్శించారు. పింఛన్ ఎప్పుడిస్తరని అవ్వతాతలు అడుగుతున్నారని చెప్పారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు క్రమం తప్పకుండా పెన్షన్ వచ్చేందని అంటున్నారని తెలిపారు. రెండు నెలల నుంచి ఆసరా పింఛన్ రావడం లేదని వెల్లడిరచారు. అవ్వతాతలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న పింఛన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన పేరుతో తీసుకున్న ఆరు గ్యారంటీల దరఖాస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజాపాలన ఆచరణలో ఏమైందన్నారు. పేదల పట్ల ఇంత వివక్ష ఎందుకని నిలదీశారు. ఏపీ సీఎం మొదటి సంతకంతో పింఛన్ రూ.4 వేలకు పెంచారని, వీరీరు ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలన్నారు. పక్కన ఆంధ్రప్రదేశ్ ఇచ్చినప్పుడు వీరీరెందుకు ఇవ్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వికలాంగులకు రూ.6 వేల పింఛన్ వెంటనే ఇవ్వాలన్నారు. చేనేత, గీత కార్మికులకు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ పేషెంట్లకు బీఆర్ఎస్ హాయంలో పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చామని చెప్పారు. ఇంటికి రెండు పింఛన్లు ఇస్తామన్నారని గుర్తుచేశారు. ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు ఇస్తే ఆశా వర్కర్లు ఎందుకు వైద్యవిధాన పరిషత్‌కు వస్తారని ప్రశ్నించారు. ఎన్‌హెచ్ఎం కింద 17 వేల మంది పనిచేస్తున్నారని, వారికి వెంటనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐదు నెలల నుంచి సఫాయి కార్మికులకు ఎందుకు వేతనాలు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. వెంటనే గ్రామ పంచాయతీయలకు నిధులు విడుదల చేయాలన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులపై కేసీఆర్ బొమ్మ ఉందని ఇవ్వట్లేదని, 1.5 లక్షల మంది చెక్కుల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లు రోడ్లు ఎక్కుతున్నారని, 60 వేల మంది జీతాల కోసం వేచిచూస్తున్నారన్నారు. తమ హాయాంలో వారికి జీతాలు ఆపలేదన్నారు.

# ప్రశాంతంగా బక్రీద్ ప్రార్థనలు

- భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు
- పలుచోట్ల గోవులను అడ్డుకున్న హిందూ సంఘాలు
- పాతబస్తీలో గోవులను కొనుగోలు చేసిన నేతలు

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** బక్రీద్ పండుగ ప్రార్థనలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం నుంచే పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకో లేదు. ముస్లింలు పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నేతలు ముస్లింతకు అభినం దనలు తెలిపారు. కొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో వివాదాస్పద ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని ఒక వర్గం అరాటపడు తుంటే, గోవధ జరుపుతామని మరో వర్గం చర్యలకు పాల్పడుతుంది. ఈ తరుణంలో పోలీసులు అనేక ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. గోవుల తరలింపుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు సైతం పోలీసు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడా గోవుల తరలింపు జరగకుండా అడ్డుకోవాల్సిందిగా పోలీసులకు చెప్పింది. బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ వేసిన పిటీషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. పోలీసులు ఎన్ని చెక్ పోస్టులు పెట్టినా.. కొన్నిచోట్ల గోవులను అక్రమంగా తరలించి గోవధ జరిపేందుకు నిర్ణయించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి పరిణామాలు జరిగిన ప్రతి చోట ఘర్షణలు తలెత్తాయి. మెదక్ లాంటి ప్రాంతాల్లో ఇప్పటికీ ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. హైదరాబాదులో కూడా చాలా ప్రాంతాల్లో గోవుల తరలింపును ఒక వర్గం యువకులు అడ్డుకొని ఆందోళన చేశారు. గోవులను తరలిస్తున్న వ్యక్తులపై పోలీసులు కేసులు పెట్టడం లేదంటూ విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్ నేతలు సైతం ఆరోపించారు. అయితే నగరానికి సంబంధించి ఇలాంటి గొడవలు చోటు చేసుకోకుండా గోభక్త ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు గణెలిష్ యాదవ్ ఓ కొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇరు వర్గాలు గొడవ పడకుండా చూసే ప్రయత్నంలో భాగంగా ఆయన పాతబస్తీలోని సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించారు. గో వధ కోసం జరుగుతున్న అమ్మకాలను గమనించి తానే గోవులను కొనే ప్రయత్నం చేశారు. పాతబస్తీలో ఉన్న గోవులను రక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అయిన తెలిపారు. పాతబస్తిలో ఉన్న 15 ఎద్దులు, రెండు ఆవులను గణెలిష్ యాదవ్ కొనుగోలు చేశారు. ఒక్కొక్క ఆవును రూ.35 వేలకు కొనుగోలు చేశారు. గణెలిష్ యాదవ్ చేసిన పనిని హిందూ సంఘం నేతలు అభినందించారు. బక్రీద్ రోజు గోవుల విక్రయాలు జరగకుండా.. గోవులను విక్రయిస్తున్న వారి నుండే వాటిని కొనుక్కొని తమ ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేయాలని అయిన పిలుపునిచ్చారు. ఇలా చేస్తే గోవధ జరగకుండా ఉండేందుకు ఆస్కారం ఉంది అని ఆయన తెలిపారు. ఇప్పటివరకు గోవుల తరలింపుకు సంబంధించి పోలీసులు 100కు పైగా కేసులు నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 200 చెక్ పోస్టులు పెట్టి గోవుల తరలింపును అడ్డుకుంటున్నారు. బక్రీద్ పండుగ రోజు హిందూ సంఘాలు కొత్త నిర్ణయం తీసుకున్నాయి.

# మరికొందరు ఐపీఎస్‌ల బదిలీ

### హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** తెలంగాణలో రెండు రోజుల కిందట భారీగా ఐఏఎస్ ల బదిలీ జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా భారీగా ఐపీఎస్‌ల బదిలీలు చేపట్టింది. పలు జిల్లాల ఎస్పీలు సహా ఏకంగా 28 మంది ఐపీఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సోమవారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేసారు. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా రుత్‌రాజ్, సీఐడీ ఎస్పీగా విశ్వజిత్ కంపాటి, జోగులాంబ గద్వాల ఎస్పీగా టి. శ్రీనివాస రావు, సూర్యాపేట ఎస్పీగా సన్‌ప్రీత్‌సింగ్, జగిత్యాల ఎస్పీగా అశోక్ కుమార్, మహబూబ్ నగర్ ఎస్పీగా జానకీ ధరావత్, మంచిర్యాల డీసీపీగా భాస్కర్, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ నియమితులయ్యారు. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ సుబ్బారాయుడును డీజీపీ ఆఫీసుకు అటాచ్ చేశారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

## ఈదురుగాలులతో భారీ వృక్షం నేలమట్టం

**ఖైరతాబాద్, ప్రజానావ:** హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. గత మూడురోజులుగా ఉకకపోత, ఎండలతో ఉన్నజనానికి ఊరటనిచ్చింది. సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృత్తమే భారీ వాన కురిసింది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత భారీ వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రేటర్ హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.నగరంలోని జూబ్లీహిల్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఒః నగర్, కొత్తపేట, దిల్ సుఖ్ నగర్, మలక్ పేట, సంతోష్ నగర్, ఐస్ సదన్, ఉప్పల్, కాప్రా, మేడ్చల్, మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కొండాపూర్, మియాపూర్, బీహెచ్‌ఈఎల్, సికింద్రాబాద్, బేగంపేట, అవిరీర్‌పేటలో భారీ వర్షం పడుతోంది. ఫిలింనగర్‌లో భారీ వర్షం పడిరది. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా జీహెచ్‌ఎంసీ అలర్ట్ అయింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దంటూ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ బల్దియా సూచించింది.. రాగల గంటపాటు నగరవ్యాప్తంగా భారీ వర్షం పడుతుందని వాతావరణ కేంద్రం వెల్లడిరచింది. వర్షం పడుతుండటంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య నెలకొంది. ఈదురుగాలుల కారణంగా టోలిచౌకీ– గోల్కొండ ఎండీ లైన్స్‌లో 200 ఏళ్ల నాటి వృక్షం నేలకూలింది. ఈ ఘటనలో ఒక వ్యక్తికి గాయాలు కాగా.. నాలుగు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి.



# ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం

## త్వరలోనే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం : మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్థమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 12 ఏళ్ల తర్వాత గ్రూప్ 1 పరీక్షను తామే నిర్వహించామని చెప్పారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని చెప్పారు. పింఛన్ల పెంపులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఏపీ సీఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకోవాలన్న మాజీ మంత్రి హరీశ్ వ్యాఖ్యలకు కౌంటర్ వేశారు. హరీశ్ రావు చంద్రబాబును ఉదాహరణగా తీసుకున్నారంటే ఆయన పరిస్థితి ఏంటో అర్థమవుతుందని విమర్శించారు. తాము తెలంగాణ ప్రజలు ఆలోచనలను అమలు చేస్తాం కానీ.. ఏపీ ఆలోచనలు కాదన్నారు. తాము చెప్పిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఆశ వర్కర్ల గురించి మాట్లాడే హక్కు హరీష్ కు లేదన్నారు. వాళ్ల హయాంలో ఆశా వర్కర్స్ ను గుర్రాలతో తొక్కించారని విమర్శించారు. త్వరలోనే ఇచ్చిన హావిరీలను అమలు చేస్తామని చెప్పారు. పెద్దపల్లిలో జరిగిన ఘటనపై విచారణ జరుగుతుందన్నారు శ్రీధర్ బాబు. ఘటన జరగడం దురదృష్టకరమని.. శాంతి భద్రత విషయంలో తమ ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. మెదక్‌లో జరిగిన మతఘర్షణల విషయంలో సీరియస్ గా ఉన్నాం.. ఘటన వెనక ఎవరి హస్తం ఉన్నా ఉక్కు పాదంతో అణిచివేస్తామని చెప్పారు.

# రాజకీయాల్లోకి శశికళ

## అన్నా డీఎంకేను చేపట్టే యోచన

**చెన్నై, జూన్17 :**తమిళనాడులో రాజకీయ సవిరీకరణాలు మారుతున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అన్నాడీఎంకే తో పాటు.. బీజేపీ కూడా తుడిచి పెట్టుకుపోయింది. దీంతో డీఎంకేకి పోటీ లేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో దివంగత సీఎం జయలలిత సహచరిణి శశికళ మళ్లీ పొలిటికల్ సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. తమిళనాడుకు నేనున్నానంటున్నారు. తన పని అయిపోలేదని.. ఇంకా పోరాడే సత్తా ఉందని చెబుతున్నారు శశికళ. 2026లో తమిళనాడులో అమ్మ పాలనను తీసుకొస్తానంటున్నారు. త్వరలోనే ప్రజల్లోకి వచ్చి పర్యటిస్తానని వారికి భరోసా కల్పిస్తామని అన్నారు. ప్రస్తుతం శశికళ అన్నాడీఎంకేలో లేకపోయినా.. ఆ పార్టీని రక్షించేది తాను మాత్రమే అంటున్నారు. డీఎంకే కోరల నుంచి తమిళనాడు ప్రజలను కాపాడాలంటే.. అన్నాడీఎంకే రావాల్సిన పరిస్థితి ఉందంటున్నారు శశికళ. అసలు రాజకీయాలే వద్దనుకున్న శశికళ, అసలు శశికళే వద్దనుకున్న అన్నాడీఎంకే వర్గాల మనసు మారిందా..? మూడు ముక్కలైన రెండాకుల పార్టీ మళ్ళీ ఒక్కటవు తుందా..? శశికళ అందుకు సిద్ధంగా ఉన్నారా? అంటే అవుననే వాదన బలంగా వినిపిస్తోంది. అందుకు అనేక కారణాలు కళ్లముందు కనబడుతున్నాయి. జయలలిత మ రణం తర్వాత శశికళ సారథ్యంలో ఎడపాడి పలనీ స్వామి సిఎం అయ్యారు.. శశికళ జైలుకి వెళ్లాక సీన్ మారింది. పలనీ ప్లేట్ మార్చారు. శశికళను పార్టీ చీఫ్ పదవి నుంచి, పార్టీ నుంచి తొలగించారు. ఆ తర్వాత పరిణామాల్లో మాజీ సీఎంలు ఓ పన్నీర్ సెల్వం, పలనీ స్వామి రెండుగా విడిపోయారు. శశికళ మేనల్లుడు టీటీవీ దినకరన్ అమ్మా మక్కల్ మున్నేట్ర కళగం ని స్థాపించారు. అంటే అన్నాడీఎంకే ఓటు బ్యాంకు మూడుగా చీలిపోయింది. కొందరు అన్నాడీఎంకే మాజీ ఎంపీలు బీజేపీ గూటికి కారడంతో లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి డ్యామేజ్ మరింత పెరిగింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధికారంలోకి రాగా.. అన్నాడిఎంకే 64 స్థానాలకు పరిమితం అయ్యింది. తాజా లోకసభ ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరిలోని 40కి 40 స్థానాల్లో డీఎంకే కూటమి విజయం సాధించింది. డీఎంకే పట్ల వ్యతిరేకత ఉన్నా అన్నాడిఎంకె ఓటు బ్యాంకు మూడుగా చీలడంతో డీఎంకే కూటమికి కలిసొచ్చింది. అందుకే అన్నాడీఎంకే మళ్ళీ అధికారంలోకి రావాలంటే మూడు ముక్కలైన పార్టీ అంతా ఏకతాటిపైకి రాక తప్పదు అంటోంది చిన్నమ్మ. అన్నాడిఎంకెలో కూడా కీలక నేతలు అందుకు సమ్మతిస్తున్నట్లు సంకేతాలు ఇస్తున్నారు. ఏపీఎస్, ఓపిఎస్ కూడా ఇందుకు సిద్ధం కావాలని, లేదంటే డీఎంకేని కొట్టడం సాధ్యం కాదన్న వాదన బలంగా వినిపిస్తోంది. అయితే అన్నాడీఎంకేపై శశికళ నీడకూడా పడకూడదని కోరుకునే సీనియర్ నేతలు అన్నాడీఎంకేలో చాలా మందే ఉన్నారు. అన్నాడీఎంకే శశికళ చేతికి వెళితే ఇక తమ రాజకీయ భవితవ్యం ముగిసిపోయినట్లేనని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో అన్నాడీఎంకేను తన ఆధీనంలోకి తీసుకోవడం శశికళకు అంత ఈజీ పనికాదు. అటు నటుడు విజయ్ కూడా తమిళగ వెట్రి కళగం స్థాపించి 2026 ఎన్నికల టార్గెట్ గా ప్రజల్లోకి వస్తున్నారు.



# యువకుడిని బలితీసున్న ఆన్‌లైన్ బెట్టింగ్

**మెదక్, ప్రజానావ :** ఆన్‌లైన్ బెట్టింగ్ మరో యువకుడి ప్రాణాలు తీసింది. ఆర్థికంగా నష్టపోయిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్ జిల్లా రామాయంపేటలో జరిగింది. మండలంలోని ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన దొమ్మాట భానుప్రసాద్ (24) అనే యువకుడు గత కొన్నిరోజులుగా ఆన్‌లైన్‌లో గేమ్‌లు ఆడుతున్నాడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడిన భాను ప్రసాద్ రూ.1.50 లక్షలు పోగొట్టు కున్నాడు. పైగా తెలిసిన వారి వద్ద అప్పులు కూడా చేశాడు. పెట్టిన డబ్బులన్నీ పోవడంతో మనస్తాపానికి గురైన యువకుడు ఐదురోజుల క్రితం తమ వ్యవసాయ బావివద్దకు వెళ్లి పురుగు మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే రామాయంపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానకు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు.

# ఖైరతాబాద్ గణేశుడి ప్రతిష్ఠకు అంకురార్పణ

## కర్రపూజతో ప్రారంభించిన ఎమ్మెల్యే దానం

**ఖైరతాబాద్, ప్రజానావ:** ఖైరతాబాద్ మహా గణపతి విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు కర్రపూజ నిర్వహించారు. ఈసారి 70 అడుగుల వినాయకుడి మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. కర్రపూజ పూర్తయిన అనంతరం ఆయన విరీడియాతో మాట్లాడారు 'ఖైరతాబాద్‌లో పర్యావరణహిత విగ్రహం ఏర్పాటు చేస్తాం. సంప్రదాయం ప్రకారం కర్రపూజ చేసి విగ్రహం ఏర్పాటు ప్రారంభించాం. గతంలో కంటే మెరుగ్గా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆ మేరకు అన్ని విభాగాలను సమాయత్తం చేస్తున్నాం. రాబోయే రెండుమూడు రోజుల్లో ఉత్సవ కమిటీలతో సమావేశమై చర్చిస్తాం. వచ్చిన ప్రతి భక్తుడికి ప్రసాదం ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం' నాగేందర్ వివరించారు.

# గర్భిణికి ఆర్టీసీ సిబ్బంది కాన్పు

## అభినందించిన సీఎం రేవంత్

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** కరీంనగర్ బస్ స్టేషన్‌లో గర్భిణికి కాన్పు చేసి మానవత్వం చాటుకున్న టీజీఎస్ ఆర్టీసీ మహిళా సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. సకాలంలో స్పందించడం వల్ల తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఇలాగే మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నట్లు సీఎం ఎక్స్(ట్విటర్)లో పోస్టు పెట్టారు. ఈ ఘటనకు సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్త చూసి సీఎం స్పందించారు. ఊరెళ్దామని వచ్చిన ఓ నిండు గర్భిణి కరీంనగర్ బస్టాండ్‌లో నొప్పులు పడుతుంటే ఆర్టీసీ మహిళా సిబ్బంది చీరలు అడ్డుపెట్టి డెలివరీ చేశారు. 108 వాహనం వచ్చే లోపే సాధారణ ప్రసవం చేసి తల్లి, బిడ్డను ఆస్పత్రికి తరలించారు. దీంతో వీరిపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# రైల్వేను మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం

**• ప్రచారం తప్ప రైల్వేల అభివృద్ధికి చేసిందేమీ లేదు : బెంగాల్ సీఎం మమతా బెనర్జీ**



**పశ్చిమ బెంగాల్:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బీజేపీ ప్రభుత్వ నియంత్రణ లోని రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయాణికుల సౌకర్యాలను పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేశారు. మోడీ ప్రభుత్వం ఎన్నికలను మాత్రమే పట్టించుకుంటున్నదని ఆమె విమర్శించారు. సోమవారం బెంగాల్‌లో జరిగిన ఘోర రైలు ప్రమాదం నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రధాని మోడీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తాను రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో రెండు, మూడు రైలు ప్రమాదాలు చూశాక అటువంటి రైళ్ల ప్రమాదాలను నివారించేందుకు డివైజ్‌ను రూపొందించి, అందుబాటులోకి తీసుకొచ్చాం. ఆ తర్వాత రైళ్ల ప్రమాదాలు ఆగిపోయాయని మమతా తెలిపారు. కానీ, ఇప్పుడు రైల్వే శాఖలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొంది. రైల్వే శాఖ సమస్యలతో నిండిపోయిందని ఆమె విచారం వ్యక్తం చేశారు. రైల్వేను ప్రధాని మోడీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. 'రైల్వే అధికారులు, రైల్వే ఇంజనీర్లు, రైల్వే టెక్నికల్ సిబ్బంది, కార్మికులు ఇలా ఎవరినీ పట్టించుకోవడంలేదు. వారంతా ఇబ్బందులు పడుతున్నారు. వారి పాత పెన్షన్‌ను రద్దు చేశారు. ఈ విషయంలో తాను పూర్తిగా రైల్వే ఉద్యోగులు, అధికారులకు మద్దతిస్తున్నాను. కానీ మోడీ ప్రభుత్వం వారిని పట్టించుకోకుండా ఎన్నికల్లో ఎలా అవకతవకలకు పాల్పడాలి, రిగ్గింగ్ ఎలా చేయాలనే దానిపై పనిచేస్తున్నారని విమర్శించారు. తన హయాంలో రైల్వేల అభివృద్ధిని అవసరమైనన్ని నిధులు సమకూర్చాను. ఇప్పుడు మోడీ సర్కార్ రైల్వే బడ్జెట్‌ను తొలగించి, వాటికి సరైన నిధులు కేటాయించకుండా వదిలేశారు. వందే భారత్ రైళ్ల గురించి ప్రచారం తప్ప రైల్వేల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఏమీ చేయలేదని మమతా బెనర్జీ ఆరోపించారు.

# జనసేనకు మరో కీలక పదవి!

**• డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వనున్నట్లు టాక్ • ఎవరికి దక్కుతుందోనని సర్వత్రా ఆసక్తి**



**అమరావతి, ప్రజానావ:** ఏపీ ప్రభుత్వంలో ఇప్పుడు జనసేనకు మరింత కీలక భాగస్వామ్యం ఇవ్వాలని చంద్రబాబు చూస్తున్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే మొన్నటి ఎన్నికల్లో అసలు టీడీపీకి అన్ని సీట్లు రావడానికి కూడా జనసేనతో పొత్తులే కారణం అని అంటున్నారు. అందుకే చంద్రబాబు నాయుడు కూడా వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబోతున్నారంట. ఇప్పటికే పవన్ కల్యాణ్ కు డిప్యూటీ సీఎం పదవితో పాటు కీలక శాఖలను అప్పగించారు. దాంతో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు కీలక శాఖలే ఇచ్చారు. ఇక ఇప్పుడు జనసేనకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని చూస్తున్నారంట. అది కూడా బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారికే ఇవ్వాలని చూస్తున్నారు. అలా అయితే జనసేనాని నిర్ణయిస్తే నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవికి అవకాశం దక్కనుంది. జనసేన నుంచి గెలిచిన ఏకైక మహిళా ఎమ్మెల్యే ఆమెనే. కాబట్టి ఇప్పుడు ఆమెకు అవకాశం దక్కుతుందని అనుకుంటున్నారు. వైసీపీ హయాంలో కూడా బ్రాహ్మణులకే డిప్యూటీ స్పీకర్ పదవి దక్కింది కాబట్టి.. ఇప్పుడు కూడా ఆ సామాజిక వర్గానికే ఇవ్వనున్నట్టు తెలుస్తోంది.

# రాష్ట్రంలో రోజుకో మర్డర్, అత్యాచారం!

**• కాంగ్రెస్‌పై బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ విమర్శలు**



**హైదరాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలో రోజుకో మర్డర్, అత్యాచారం జరుగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోకపోగా కనీ సంరివ్యూ కూడా చేపట్టలేదని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ విమర్శలు చేశారు. సోమవారం నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. రెండ్రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో దారుణ ఘటన జరిగిందని, ఆరేళ్ళ బాలి కపై అఘా యిత్యానికి పాల్పడి హత్య చేశారని మండిపడ్డారు. సభ్య సమాజానికి తలవంపులు తెచ్చే లా ఈ ఘటన ఉందన్నారు. అఘాయిత్యా నికి పాల్పడిన వ్యక్తి గంజాయి మత్తులో ఉన్నారని తెలుస్తోందన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంద ని చెబుతున్న కాంగ్రెస్ నేతలకు ఇది చెం పపెట్టులాంటిదని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పది రోజుల క్రితమే నిందితుడు మి ల్లులో చేరినట్లు తెలుస్తోందని, లేబర్ రికార్డు లు కూడా మె-యింటైన్ చేయని పరిస్థితి ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రేవంత్ కు వలస జీవుల గురించి బాగా తెలుసని, కానీ 15 రోజుల క్రితం వలస వెళ్లిన కుటుంబానికి చెందిన చిన్నారిపై ఈ ఘటన జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. వలసలు తగ్గాయని చెబుతున్న రేవంత్‌కు ఈ వలసలు కనిపించ దం లేదా? అని పాల్వాయి ప్రశ్నించారు. రాష్ట్రంలో 8 నెలలుగా లా అండ్ ఆర్డర్ పూర్తి గా గాడి తప్పిందని, ఈ ఘటనతో అయిని రేవంత్ కు కనువిప్పు కలగాలని నిలదీశారు. కాంగ్రెస్‌లో ఇంటి తగాదా వల్ల రాష్ట్రానికి హోంమంత్రి, విద్యాశాఖ మంత్రిని నియ మించడం లేదని పాల్వాయి హరీశ్ విమర్శలు చేశారు. కేబినెట్ విస్తరణ చేపట్టి కూడా మంత్రిని నియమించే పరిస్థితి లేదని ఆగ్ర హం వ్యక్తంచేశారు. హోంశాఖ మంత్రిని నియమిస్తే కనీసం చర్యలు అయినా తీసుకునే వారని నిలదీశారు. సీఎం పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కోసం ఢిల్లీకి డబ్బులు పంపించే పనిలో బిజీ అయిపోయారని, ఇక మంత్రులు వాళ్ళ సంపాదనలో నిమగ్నమయ్యారని పాల్వాయి హరీశ్ ఆరోపణలు చేశారు. బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని, నిందితునికి కఠిన శిక్ష వేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబా నికి ఇల్లు, రూ.20 లక్షల పరిహారం, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ 8 నెలల్లో పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం కేటాయిం చలేదని, కొత్త ప్రభుత్వం వచ్చాక ఎంపీటీసీ లు, జెడ్పీటీసీలు, సర్పంచ్ లకు జీతాలు కూడా లేవని మండిపడ్డారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బిల్డింగ్ శాఖలో కూడా బిల్లులు చెల్లించలేదన్నారు. మున్సిపాలిటీలకు కూడా 8 నెలలుగా ఒక్క రూపాయి రాలేదని మండిపడ్డారు. నాలాల సమస్యలు వస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈ అన్ని అంశా లపై వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తుతామని పాల్వాయి హరీశ్ పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించలేదని రాష్ట్ర ప్రభుత్వం చెంపలేసుకుని తప్పును ఒప్పుకోవాలని పాల్వాయి హరీశ్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో తప్పిదం జరిగిందని ఎన్టీఏ చెబుతోం దని, మార్కుల కేటాయింపులో తప్పులు జరి గాయని చెబుతున్నారన్నారు. అలాంటిది జరి గితే చెక్ చేసి సరిచేస్తారని, అయినా అభ్యర్థు లకు నమ్మకం లేకుంటే వారికి రీ టెస్ట్ కండక్ట్ చేస్తామన్నారు. అంతేకాని ప్రతిపక్షాలు బట్ట కాల్చి మీద వేయొద్దని పాల్వాయి హరీశ్ తెలిపారు.

# రేషన్ కార్డుదారులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

**• కందిపప్పు, పంచదార పంపిణీకి నిర్ణయం**
**• వచ్చే నెల నుంచి మొదలు**



**విజయవాడ, ప్రజానావ:** తెల్ల రేషన్‌కార్డు దారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జులై నెల నుంచి రేషన్‌కా ర్డు దారులకు బియ్యంతో పాటుగా పంచదార, కందిప ప్పును కూడా అందించనున్నారు. గత కొన్ని రోజులుగా ఏపీలో రేషన్ దుకాణాల ద్వారా కందిపప్పు పంపిణీ నిలిచి పోయింది. ఈ నేపథ్యంలో రేషన్ కార్డుదారులు ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. అయితే కొత్తగా వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై దృష్టి సారించింది. రేషన్ షాపుల ద్వారా కందిపప్పు పంపిణీ జరగడం లేదనే వార్త ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రాగా.. ఆయన వెంటనే స్పందిం చారు. కందిపప్పు పంపిణీ వచ్చే నెల నుంచి ప్రారంభిం చాలని ఆదేశించిన ట్లు సమాచారం. ఇక ముఖ్యమంత్రి ఆదేశాలతో ఏపీ పౌరసరఫరాలశాఖ అధికారులు కూడా చర్యలు చేపట్టారు. పంపిణీ కోసం కందిపప్పును కొను గోలు చేసి ఎంఎల్ఎస్ పాయింట్లకు తరలించారు. సాధారణంగా జూన్ 20 వ తేదీ వరకూ రేషన్ షాపుల కు సరుకులు చేరుకుంటాయి. ఈ నేపథ్యంలో ఒకట్రెండు రోజుల్లో కందిపప్పు, చక్కెర కూడా మిగతా సరుకులతో పాటుగా రేషన్ దుకాణాలకు చేరనుంది.

రేషన్ షాపుల్లో కందిపప్పు దొరకక పోవటంతో ఇన్నిరో జులు మధ్యతరగతి జీవులు ఇబ్బందులు పడ్డారు. బహిరంగ మార్కెట్లో కందిపప్పు రేటు రోజురోజుకూ పెరిగిపోతున్న క్రమంలో.. సగటు జీవికి తాజా నిర్ణ యం ఊరట కలిగించనుంది. మరోవైపు నూతన ప్రభు త్వం ఏర్పాటు చేసిన దగ్గర నుంచి ప్రజలకు అనుకూలంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం చంద్ర బాబు నాయుడు.. రేషన్ సరుకుల విషయంలోనూ ఊ రట నిచ్చే నిర్ణయం తీసుకున్నారని తెల్లరేషన్ కార్డుదా రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జులై ఒకటి నుంచి పెరిగిన పింఛన్లు అమల్లోకి రానుండగా.. వాటికి జత గా తెల్లరేషన్ కార్డుదారులకు ఊరట కూడా దక్కనుంది.

# జైలులో మహిళా ఖైదీ హైడ్రామా..

**ఆదిలాబాద్, ప్రజానావ:** భర్త దారుణ హత్య కేసులో ఏ 1 నిందితురాలుగా జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఓ నిందుతురాలు జైలు నుండి బయటపడేందుకు సూపర్ క్వీన్ యాక్టింగ్ ప్రదర్శించింది. ఆత్మహత్య చేసుకున్నాని.. ప్రాణాలు పోతున్నాయంటూ గొంతు పట్టుకుని కేకలు వేసింది. నిజమేనని నమ్మిన జిల్లా జైలు సిబ్బంది నిందితురాలి ప్రాణాలు కాపాడేందుకు హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు నిందితురాలు ఆరోగ్యంగానే ఉందని ఎలాంటి ప్రమాదం లేదని తేల్చడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆత్మహత్య యత్నం అంతా ఉత్తిదే అని గుర్తించిన జైలు సిబ్బంది నిందితురాలిని తిరిగి జైలుకు తరలించారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా జైల్‌లో చోటు చేసుకుంది.

### భర్తను చంపిన కేసులో రిమాండ్

జూన్ 12న ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం అర్జుని, లోకారి శివారు అటవీ ప్రాంతంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజేందర్ దారుణ హత్యకు గురయ్యాడు. 24 గంటల్లోనే కేసును చేదించిన పోలీసులు.. గజేందర్ హత్యకు కర్త, కర్మ, క్రియ భార్య విజయలక్ష్మి అని తేల్చారు. ప్రియుడి మాయలో పడి.. ఆరు లక్షల సుపారీ ఇచ్చి మరి భర్తను దారుణంగా హత్య చేయించిందని గుర్తించి అరెస్ట్ చేశారు పోలీసులు. ఈనెల 15న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదిలాబాద్ జిల్లా జైలులో రెండు రోజులు రిమాండ్ ఖైదీగా గడిపిన విజయలక్ష్మి సూపర్ యాక్టింగ్‌తో జిల్లా జైలు సిబ్బందిని బోల్తా కొట్టించే ప్రయత్నం చేసింది. జైలులో హైడ్రామా క్రియేట్ చేసి కడుపులో విపరీతమైన నొప్పి ఉందని.. అరెస్ట్ సమయంలో ఉట్నూర్ డీఎస్పీ కార్యాలయంలో బ్లేడ్ ముక్కలు మింగానని ఆదిలాబాద్ జిల్లా సూపరింటెండెంట్‌కు గోడు వెళ్లబోసుకుంది. రిమాండ్ ఖైదీ కావడం అందులోను మహిళ కావడంతో నిజమే అని నమ్మిన జైలు సిబ్బంది.. తనను కాపాడేందుకు హుటాహుటిన రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఎండోస్కోపీ నిర్వహించి ఎలాంటి ప్రమాదకర పదార్థం మింగలేదని.. బ్లేడ్ ముక్కలు లాంటివి ఏం లేవని తేల్చారు. రెండు గంటలు అబ్జర్వేషన్‌లో పెట్టిన వైద్యులు నిందితురాలి ఆరోగ్యం బాగానే ఉందని తేల్చారు. దీంతో ఊపిరి పీల్చుకున్న జిల్లా జైలు సిబ్బంది తిరిగి భద్రత నడుమ నిందితురాలు విజయలక్ష్మిని జిల్లా జైలుకు తరలించారు. విజయలక్ష్మి సూపర్ క్వీన్ యాక్టింగ్ ను చూసిన జిల్లా జైలు సిబ్బంది ముక్కు మీద వేలాసుకున్నారు. భర్తను అత్యంత కిరాతకంగా హత్య చేయించిన నిందితురాలిని కూడా నమ్మాల్సిన పరిస్థితి ఏర్పాడిందంటూ వాపోయారు.



# ఈరోజు బ్లాక్ డే..

## రాజాసింగ్ సంచలన ట్వీట్..!

**గోషామహల్ , ప్రజానావ:** బక్రీద్ పండగ వేళ బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన ట్వీట్ చేశారు 'ఆవుకు రొట్టెలు తినిపించే వారు.. మరియు రొట్టెతో ఆవును తినే వారు ఎప్పటికి సోదరులు కాలేరన్నారు. ఆవును తల్లిగా భావించే హిందూవులందరికీ ఈ రోజు 'బ్లాక్ డే' అని రాజాసింగ్ ట్వీట్ చేశారు. అయితే బక్రీద్ పండుగ సందర్భంగా రాజాసింగ్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అంతకుముందు అసదుద్దీన్ ఓవైసీ ట్విట్టర్ వేదికగా మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఫ్రిడ్జ్ లో బీఫ్ ఉందనే కారణంతో 11 ఇళ్లను బుల్డోజ్ చేసిందని ఫైర్ అయ్యారు. ఎన్నికల ముందు తర్వాత అన్యాయమనే చక్రం ఆగడం లేదన్నారు.

# హరీష్ రావు స్కామ్‌లు కూడా బయటకు వస్తాయి

**• ఆయన అవినీతి బయటకు తీస్తాం**
**• ఆరు నెలల మా పాలనపై చర్చకు సిద్ధం**
**• తప్పుడు స్టేట్ మెంట్.. తప్పుడు ఆరోపణలు కాదు**
**• హరీష్ రావుకు ఎమ్మెల్సీ బల్మూరి సవాల్**



**హైదరాబాద్, ప్రజానావ:** నిరుద్యోగ సమస్యలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశా రు. ఈ క్రమంలోనే గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ వెంకట్ బల్మూరి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకుల పాలనలో ఎప్పుడు వి ద్యార్థి, నిరుద్యోగులకు అందుబాటులో లేరని ఫైర్ అయ్యారు. గత పాలనలో ప్రజా సమ స్యలపై మాట్లాడిన వారిపై అక్రమ కేసులు పెట్టారన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జీవో 55 రద్దు చేశామని, 11,000 డీఎస్సీ పోస్టులు ఇచ్చామని గుర్తుచేశారు. పదేళ్లలో మీరు సృష్టించిన సమస్యలు పరిష్కా రం చేస్తూ విద్యార్థులకు న్యాయం చేస్తున్నా మని చెప్పారు. మీకు మీ బామ్మర్ది కి జరు గుతున్న గొడవలు బయటకు కోసం ఇవన్నీ సృష్టిస్తున్నారని విమ ర్శించారు. పదేళ్ల మీ పాలన.. ఆరు నెలల మా పాలన పై బహిరంగ చర్చకు మేము రెడీ.. అని సవాల్ చేశారు. హరీష్ రావు పేషీలో పని చేసిన ఒక వ్యక్తి స్కాం లో అరెస్ట్ అయ్యారని, సీఎంఆర్ఎఫ్‌లో జరిగిన అవినీ తినీ కూడా బయటకు తీస్తామన్నారు. హరీష్ రావు మీరు చేసిన స్కామ్‌లు కూడా బయటికి వస్తాయని, ఇప్పటికే ప్రజా ప్రభుత్వంలో జూన్ 15వ తేదీ వరకు 75 వేల చెక్ లు రెడీ అయ్యాయన్నారు. 15 వేల చెక్‌లు లబ్ధి దారులకు అందచేయడం జరిగిందన్నారు. జాబ్ క్యాలెండర్ హామీ నీ నెరవేర్చుతా మన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఎప్పటి కప్పుడు ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. పేప ర్ లీకేజి నిందితులను కఠినంగా శిక్షిస్తామని, ఇక్కడ పేపర్ లీకేజి చూసి.. అక్కడ పెద్దలు నీట్ పేపర్ లీకేజి చేశారన్నారు. హరీష్ రావు తప్పుడు స్టేట్ మెంట్.. తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని, సమస్యలు ఉంటే తనకు చెప్పాలన్నారు. సీఎం దగ్గరికి తాను తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని బల్మూరి వెంకట్ హామీ ఇచ్చారు.

# శ్రీవారి భక్తులకు శుభవార్త

## నేటి నుంచే ఆర్జిత సేవల కోటా టికెట్లు విడుదల




**తిరుపతి, ప్రజానావ:** శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం శుభవార్త చెప్పింది. సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఆర్జిత సేవా టికెట్ల కోటాను టీటీడీ మంగళవారం నుంచి విడుదల చేయనున్నది. సుప్రభాతం, తోమాల సేవ, అర్చన, అష్టదళ పాద పద్మారాధన సేవల టికెట్లను ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా కేటాయించనున్నది. ఇందుకు ఈ నెల 18న ఉదయం 10 గంటల నుంచి 20న ఉదయం 10 గంటలకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉంటుంది. ఈ మూడురోజుల్లో తమ వివరాలు నమోదు చేసుకున్న భక్తులకు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా పలు ఆర్జిత సేవల టికెట్లను టీటీడీ కేటాయించనున్నది. ఎలక్ట్రానిక్ డిప్‌లో ఆర్జిత సేవా టికెట్లు పొందిన భక్తులు ఈ నెల 20 మధ్యాహ్నం 12 గంటల నుంచి 22న మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్దేశిత నగదు చెల్లించి టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. ఇక కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, దీపాలంకార సేవ టికెట్లను ఈ నెల 21న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నది. కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, దీపాలంకార సేవల్లో వర్చువల్‌గా పాల్గొనే భక్తుల కోసం ఈ నెల 21 మధ్యాహ్నం 3 గంటలకు కోటా విడుదల చేయనున్నారు. అంగప్రదక్షిణం టికెట్లను 22న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. అదే రోజున మధ్యాహ్నం 3 గంటలకు సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులకు ప్రత్యేక ప్రవేశ దర్శనం కోసం టికెట్లు విడుదల చేయనున్నది. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను 24న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నది. తిరుపతి, తిరుమలలో వసతి గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు కోటా విడుదల చేయనున్నది.

ఈ టికెట్లను ఆన్‌లైన్‌లో ttdevasthanams.ap.gov.in ద్వారా బుక్ చేసుకోవాలని టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది.

# జగన్‌ది క్షమించరాని తప్పు

- ఒక వ్యక్తి రాష్ట్రానికి శాపంగా మారాడు
- పోలవరం ప్రాజెక్టును గందరగోళం చేశారు
- సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు
- ప్రాజెక్ట్ అనేక సంక్షోభాలను ఎదుర్కొంది
- నానా అవస్థలు పడి ప్రాజెక్టు పనులు చేపట్టాం
- పోలవరం ప్రాజెక్టు సందర్శించిన సీఎం



**పోలవరం, ప్రజానావ:** ఏపీకి ఎంతో కీలకమైన పోలవరం ప్రాజెక్టు అనేక సంక్షోభాలను ఎదుర్కొందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సోమవారం చంద్రబాబు తొలిసారిగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అధికారులతో పోలవరం ప్రాజెక్టు, స్పిల్ వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులను అడిగి ప్రాజెక్టు వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టుపై టీడీపీ చిత్తశుద్ధితో ఉందన్నారు. తెలంగాణలోని ఏడు మండలాలను విలీనం చేసిన తర్వాతే ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని చంద్రబాబు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు కోసం తాను పడిన కష్టాన్ని జగన్ బూడిదలో పోసిన పన్నీరు చేశారని విమర్శించారు. 2005లో రాజశేఖర్ రెడ్డి ప్రాజెక్టు ప్రారంభించడం, అప్పట్లోనే అవకతవకలు జరగడం, కాంట్రాక్టర్ రద్దుతో ప్రాజెక్టు అటకెక్కిందని చంద్రబాబు అన్నారు. నానా అవస్థలు పడి పోలవరం ప్రాజెక్టు పనులు చేపట్టామన్నారు. ప్రాజెక్టు పూర్తయితే గుంటూరు, రాయలసీమ వరకు తాగునీరు అందుతుందన్నారు. చైనాలో ఉన్న త్రీ గార్జస్ ప్రాజెక్టు తర్వాత అతిపెద్ద ప్రాజెక్టు పోలవరం అంటూ చంద్రబాబు తెలిపారు. 2014 నుంచి 2019 వరకు 72 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశామన్నారు. 31వ సారి ప్రాజెక్టును చూడడానికి వచ్చానని.. తన కష్టాన్ని బూడిదపాలు చేశారని మండిపడ్డారు. రాజకీయాలకు ఉండకూడని వ్యక్తి రాష్ట్రానికి ఒక శాపంగా మారారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ చేపట్టారని.. ఏజెన్సీతో పాటు సిబ్బందిని మార్చారని సీఎం చంద్రబాబు అన్నారు. డయాఫ్రమ్ వాల్‌ను గత ప్రభుత్వం కాపాడు కోలేదన్నారు. ఈ ప్రాజెక్టుపై వంద సార్లు సమీక్షలు నిర్వహించామని.. రూ.446 కోట్లతో మరమ్మతులు చేసినా బాగవుతుందనే పరిస్థితి లేదన్నారు. సమాంతరంగా డయాఫ్రమ్ వాల్ కడితే రూ.990 కోట్లు ఖర్చవుతుందని.. గతంలో ప్రాజెక్టు కొనసాగి ఉంటే 2020 చివరి నాటికి పూర్తయ్యేదన్నారు. పోలవరం పూర్తికి నాలుగు సీజన్లు కావాలని అధికారులు చెబుతున్నారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అన్నీ సవ్యంగా జరిగితేనే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేందుకు నాలుగేళ్లు పడుతుందని అధికారులు అంటున్నారని చంద్రబాబు స్పష్టం చేశారు.

# రూ.2 వేలు తగ్గిన బంగారం ధర



**ముంబై:** గతవారం భారీ ర్యాలీని కొనసాగించిన పసిడి ధరలు కొత్త వారంలో ప్రజలకు స్వల్ప ఊరటను కల్పిస్తున్నాయి. సోమవారం బక్రీద్ పండుగ వేళ గోల్డ్ రేటు తగ్గటంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో అనేక మంది తమ షాపింగ్ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. రూ.లక్షను రూ.65 లక్షలు చేసిన మ్యూచువల్ ఫండ్ ఇదే.. 22 క్యారెట్ల పసిడి ధర 100 గ్రాములకు నిన్నటితో పోల్చితే ఏకంగా రూ.2000 పతనాన్ని నమోదు చేసింది. ఈ క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో రిటైల్ తగ్గిన విక్రయ ధరలను పరిశీలిస్తే గ్రాముకు.. చెన్నైలో రూ.6690, ముంబైలో రూ.6630, దిల్లీలో రూ.6645, కలకత్తాలో రూ.6630, బెంగళూరులో రూ.6630, కేరళలో రూ.6630, జైపూరులో రూ.6645, లక్నోలో రూ.6645, నాశిక్ లో రూ.6633, మంగళూరులో రూ.6630, అయోధ్యలో రూ.6645, గురుగ్రాములో రూ.6645, నోయిడాలో రూ.6645 వద్ద కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు 100 గ్రాములకు ధర నిన్నటితో పోల్చితే రూ.2200 క్షీణతను నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో రిటైల్ తగ్గిన విక్రయ ధరలను పరిశీలిస్తే గ్రాముకు.. చెన్నైలో రూ.7298, ముంబైలో రూ.7233, దిల్లీలో రూ.7248, కలకత్తాలో రూ.7233, బెంగళూరులో రూ.7233, కేరళలో రూ.7233, జైపూరులో రూ.7248, లక్నోలో రూ.7248, నాశిక్ లో రూ.7238, మంగళూరులో రూ.7233, అయోధ్యలో రూ.7248, గురుగ్రాములో రూ.7248, నోయిడాలో రూ.7248గా ఉన్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.6,630గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7,233 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.95,600 వద్ద కొనసాగుతోంది.

# ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం వార్నింగ్

- విధుల్లో సమయపాలన పాటించడం లేదని ఆగ్రహం
- లైవ్ లొకేషన్ డిటెక్షన్ అమలు చేయాలని ఆదేశం
- ఆలస్యంగా రావడం, ముందు వెళ్తే ఇకపై వారికి సీఎల్
- ఎండీఓల హెచ్‌ఓడీలు అంటెడెన్స్ బాధ్యతలు
- కొత్త మార్గదర్శకాలు విడుదల చేసిన కేంద్ర మంత్రిత్వ శాఖ



**ముంబై:** ఏళ్లతరబడి ప్రభుత్వ కార్యాలయాల్లో పెరిగిపోయిన ఓ అలవాటును మార్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధమైంది. అందుబాటులో ఉండని సిబ్బందిపై కొరడా ఝుళిపించేందుకు రెడీ అయింది. పలు కొత్త నిబంధనలను ప్రవేశపెడుతూ నిర్ణయం తీసుకుంది. పాటించని వారిపై తీవ్ర చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని స్పష్టం చేసింది. సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు తీసు కుంటామని కేంద్రం హెచ్చరించింది. కార్యాలయానికి ఆలస్యంగా హాజరుకావడం, ఆఫీసు నుంచి త్వరగా బయలుదేరడం అలవాటుగా మారిన అధికారుల ప్రవర్తనను తీవ్రంగా పరిగణించాలని పేర్కొంది. అనేక మంది ఆధార్ ఎనేబుల్డ్ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్‌లో తమ హాజరును నమోదు చేయడం లేదని, కొంతమంది ఉద్యోగులు రోజూ ఆలస్యంగా వస్తున్నారని గుర్తించిన తర్వాత చర్యలకు ఉపక్రమించింది.

### లైవ్ లొకేషన్ డిటెక్షన్ తప్పనిసరి

లైవ్ లొకేషన్ డిటెక్షన్ మరియు జియో-ట్యాగింగ్ అందించే మొబైల్ ఫోన్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ సిస్టమ్‌ను ఉపయోగించాలని సిబ్బంది మంత్రిత్వ శాఖ ఒక ఆర్డర్‌లో సూచించింది. ఈబీఏఎస్ అమలును ఇటీవల సమీక్షించామని, సిబ్బంది అలసత్వాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు చెప్పింది. అన్ని మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌లు మరియు సంస్థలు(ఎండీఓ) ఉద్యోగుల హాజరు నివేదికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించింది. ఎండీఓల హెచ్‌ఓడీలు అందరూ తమ ఉద్యోగుల హాజరుకు సంబంధించి www.attendance.gov.in పోర్టల్ నుంచి కన్సాలిడేటెడ్ రిపోర్ట్‌ను రోజూ డౌన్‌లోడ్ చేసి, డీఫాల్టర్లను గుర్తించాలి అని కేంద్రం తన ఆర్డర్‌లో పేర్కొంది. ఆలస్యంగా హాజరైన ప్రతి రోజుకు సగం రోజు క్యాజువల్ లీవ్ (సీఎల్) డెబిట్ చేయబడాలని తెలిపింది. నెలలో 2 సందర్భాలు మించకుండా 1 గంట వరకు ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతించాలని సూచించింది. అయితే అందుకు కారణం సమర్థించదగినదిగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ నిబంధనలు పాటించని పక్షంలో క్రమశిక్షణా చర్యలు ప్రారంభించాలని తేల్చి చెప్పింది. 'ముందస్తుగా బయలుదేరడం కూడా ఆలస్యంగా వచ్చినట్లుగానే పరిగణించబడుతుంది. ముఖ్యమైన అసైన్‌మెంట్‌లు, శిక్షణలు, డిప్యుటేషన్‌లు, బదిలీలు, పోస్టింగ్‌ల వేళ సదరు ఉద్యోగి సమయపాలన మరియు హాజరు డేటాను కూడా పరిగణనలోకి తీసుకోవాలి' అని కేంద్రం తెలిపింది. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) రూపొందించిన ఆండ్రాయిడ్/ ఐఓఎస్ ఆధారిత ఫోన్‌లను ఉపయోగించి ఫేస్-బేస్డ్ అథెంటికేషన్ అప్లికేషన్‌ల వినియోగాన్ని కూడా హైలైట్ చేసింది.



# ఐసీయూలో తండ్రి..

## ఆస్పత్రిలో పెళ్లి చేసుకున్న కూతుళ్లు

**లక్నో:** ఆ తండ్రి కోరిక నెరవేర్చడానికి కూతుర్లు ఏకంగా ఆస్పత్రిలోనే పెళ్లి చేసుకున్నారు. తండ్రి ఐసీయూలో ఉండటంతో.. చావుబతుకుల నడుమ కుమార్తెల పెళ్లి చూడాలనే కోరికను వారు ఇలా నెరవేర్చారు. ఈ ఘటన ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో జరిగింది. మోహన్‌లాల్‌గంజ్ గ్రామానికి చెందిన 70 ఏళ్ల జునైద్ మియాన్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దాంతో ఆయన్ను ఐసీయూలో ఉంచి ట్రీట్ మెంట్ ఇచ్చారు. కాగా అంతకు ముందే కుమార్తెలు ఇద్దరికీ పెళ్లి సంబంధాలు కుదిరాయి. మరికొన్ని రోజుల్లో వివాహం ఉండగా ఇలా జరిగింది. దాంతో కుమార్తెలు తమ పెళ్లి చూడాలన్న తండ్రి కోరికను నెరవేర్చాలని అనుకున్నారు. దీంతో ముంబైకి చెందిన వరులు లక్నో చేరుకున్నారు. ఆదివారం జునైత్ కుమార్తెలు, వరులు నిఖా జరిపే మత పెద్ద, ఒకరిద్దరు బంధువులు మెడికల్ దుస్తులు ధరించారు. ఐసీయూలో తండ్రి ముందు పెళ్లి చేసుకున్నారు. ఇదంతా బంధవులు వీడియో తీయగా సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయింది. దాంతో తండ్రి కోరికను నెరవేర్చిన ఆ నలుగురిని అందరూ అభినందిస్తున్నారు.

# టెస్లాకారును హ్యాక్ చేయొచ్చు : రాజీవ్ చంద్రశేఖర్



**ఢిల్లీ :** ఈవీఎంలు హ్యాకింగ్ కు గురవుతున్నా యని టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ చేసి ఆరోపణలు రాజకీయంగా తీవ్ర దుమారం రేగింది. ఈ ఆరోపణలపై కేంద్రమాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పందించారు. ఈవీఎంలను హ్యాక్ చేసే ఛాన్స్ ఉందంటే.. టెస్లా కార్లను హ్యాక్ చేసే వీలుంటుందని మస్క్ కౌంటర్ ఇచ్చారు. "క్యాలిక్యులేటర్, ఎలక్ట్రానిక్ టోస్టర్నే తీసుకోండి.. వాటిని హ్యాక్ చేయలేం.. ఈవీఎంలు కూడా అలాంటివే" విమర్శించారు. ఈవీఎంలు కేవలం ఓట్లను లెక్కించి.. రిజల్ట్‌ని స్టోర్ చేస్తాయని వివరించారు. తాను మస్క్ కాకపోయినప్పటికీ, సాంకేతికతపై తనకు కాస్త పరిజ్ఞానం ఉందన్నారు. ఈ ప్రపంచంలో అత్యంత సురక్షితమైన ఎలక్ట్రానిక్, డిజిటల్ పరికరమేదీ ఉండదన్నారు. టెస్లా కారునూ హ్యాక్ చేయొచ్చని ఎవరైనా చెప్పొచ్చు అని విమర్శలు గుప్పించారు. అమెరికా నియంత్రణలోని ప్యూర్టో రికోలో ఇటీవల నిర్వహించిన ప్రైమరీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఆందోళన వ్యక్తంచేసిన మస్క్.. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంలను తొలగించడం ద్వారా హ్యాకింగ్ను నివారించొచ్చని సూచించారు. దీనిపైనే కేంద్ర మాజీమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పందించారు. భారత ఈవీఎంలకు బ్లూటూత్, వైఫై, ఇంటర్నెట్ తో.. కనెక్టివిటీ ఉండదని, వీటిని రీప్రోగ్రామ్ చేయడం కూడా కుదరదని ఆయన బదులిచ్చారు.

## ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో పవర్ కట్.. బోర్డింగ్, చెక్ ఇన్ సేవలకు బ్రేక్..!

**ఢిల్లీ:** దేశ రాజధానిలో నీటి సమస్యతో పాటు విద్యుత్ సమస్య కూడా ఉందని సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. తాజాగా ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దాదాపు అరగంట పాటూ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ అంతరాయం కారణంగా బోర్డింగ్, చెక్ ఇన్ సేవలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. చెక్-ఇన్ కౌంటర్ల వెలుపల క్యూలో ఎదురు చూపులు చూస్తూ.. అటు ప్రయాణికులు, ఇటు ఎయిర్ పోర్టు సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా, కరెంట్ పోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. తర్వాత పవర్ రావడంతో సేవలు తిరిగి కొనసాగించారు. అయితే, ప్రయాణికులు తీవ్ర అసహనం గురవ్వడంతో ఎక్స్ వేదికగా పవర్ కట్ వీడియోలు షేర్ చేస్తున్నారు. దాదాపు రెండు గంటలు క్యూలోనే ఉన్నామని ఓ నెటిజన్ ఢిల్లీ ఎయిర్ పోర్ట్ అధికారులు, ఎయిర్ ఇండియా సిబ్బందికి ఫిర్యాదు చేశారు.

## మంత్రులు కూడా కరెంట్ బిల్లు కట్టాల్సిందే

### అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ

**అస్సాం:** అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తాజాగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. అస్సాంలోని ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో ఉన్న అధికారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యేలు, మంత్రులతో పాటు తాను కూడా ఉపయోగించుకున్న కరెంటు బిల్లుకు డబ్బులు చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే జులై 1 వ తేదీ నుంచి ఈ నిబంధన అస్సాం రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి రానున్నట్లు హిమంత బిశ్వ శర్మ.. ట్విటర్ వేదికగా వెల్లడించారు. అస్సాంలో వీఐపీ సంస్కృతికి తెరదించుతున్నట్లు ప్రకటించిన సీఎం.. ఇక నుంచి ఉన్నతాధికారులైనా, ఎమ్మెల్యేలైనా, మంత్రులైనా.. చివరికి తానైనా.. కరెంటు బిల్లులను జేబులో నుంచే ఖర్చు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఇలా చేయడం వల్ల విద్యుత్ సంస్థలు నష్టాల ఊబిలోకి కూరుకుపోకుండా ఉంటాయని.. కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలపై అదనపు భారం పడకుండా ఉంటుందని పేర్కొన్నారు. జులై 1 వ తేదీ నుంచి అస్సాంలోని ఉన్నత స్థాయి ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వం కరెంట్ బిల్లు చెల్లించదని హిమంత బిశ్వశర్మ తేల్చి చెప్పారు.

## దక్షిణ గాజాలో పగటి పూట కాల్పుల విరామం

**గాజా:** గాజాపై గత కొన్ని రోజులుగా విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణ గాజాలోని రఫాలో పగటిపూట యుద్ధానికి విరామం ఇవ్వాలని నిర్ణయించింది. పాలస్తీనియన్లకు మానవతా సాయం అందేందుకు వీలుగా స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి ఏడు గంటలవరకు కాల్పులకు విరామం ప్రకటించింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ధ్రువీకరించింది. రఫా ప్రాంతంలోని 12 కిలోమీటర్ల మేర రహదారి వెంబడి ఈ వ్యూహాత్మక విరామం కొనసాగనున్నట్లు ఐడీఎఫ్ తెలిపింది. గత కొన్ని వారాలుగా మానవతా సాయం అందక, అల్లాడుతున్న పాలస్తీనియన్లను ఊరట లభించనుంది. తదుపరి నోటీసు ఇచ్చేవరకు ఈ విరామం కొనసాగుతుందని ఐడీఎఫ్ వెల్లడించింది.



సిరిసిల్ల పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవం, కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు.

– సిరిసిల్ల, ప్రజానావ



పెద్దపల్లి జిల్లా మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. తాగునీరందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పోగుల సదానందం ఇంటి ఎదుట ఆందోళనకు దిగారు.

– ప్రజానావ, మంథని



# 19న బైక్ ర్యాలీ

**• బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు**

**హైదరాబాద్, ప్రజానావ:** బర్కత్‌పురాలోని బీజేపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యాలయంలో సోమవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు పాల్గొని మాట్లాడారు. ఈనెల 19వ తేదిన నగరానికి విచ్చేస్తున్న కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఈవీఎంలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి



**సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

**హైదరాబాద్, ప్రజానావ:** ఈవీఎంలపై దేశ వ్యాప్తంగా చర్చ జరగాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అభిప్రాయపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలోని దాదాపు 122 దేశాలలో ఈవీఎంలను వాడుతున్నారని, అమెరికా జపాన్ దేశాలతో పాటు, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సైతం ఈవీఎంలను బ్యాన్ చేశారని, ఆయా దేశాల్లో పూర్తిగా పేపర్ బ్యాలెట్‌తో ఎన్నికలను నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. మరీ అతి పెద్దప్రజస్వామిక భారత దేశంలో ఎందుకు బ్యాలెట్ ద్వారా ఎన్నికలను నిర్వహించడం లేదో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే ఫలితాల ప్రకటనలో అవకతవకలు జరిగే ప్రమాదముందని ఆరోపించారు.



# ఎస్జీటీలకు న్యాయం చేయాలి

**పాకాల శంకర్ గౌడ్**

**సిరిసిల్ల, ప్రజానావ:** ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పదోన్నతుల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని, గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా 10వేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఈ పదోన్నతుల్లో భర్తీ చేయడం లేదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రాథమిక స్థాయి పునాది వంటిదని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే 10 వేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులను ఈ పదోన్నతుల షెడ్యూల్లో కామన్ సీనియారిటీనీ పరిగణలోకి తీసుకొని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్జీటీ ఉపాధ్యాయుల బదిలీల్లో దశలవారీగా వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించాలని, తద్వారా ఆప్షన్లు పెట్టుకోవ డంలో ఎస్జీటీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి రమేశ్, జిల్లా కోశాధికారి పర్కాల రవీందర్, జిల్లా కార్యదర్శులు కోత్వాల్ ప్రవీణ్, జంగిటి రాజులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండ

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**కోనరావుపేట, ప్రజానావ:** గల్ఫ్‌లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. ఇటీవల కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి ఎల్లయ్య గౌడ్ గల్ఫ్‌లో ఆత్మహత్య చేసుకుని చనిపోగా, వారి కుటుంబ సభ్యులను సోమవారి ఆది శ్రీనివాస్ పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అలాగే ఇటీవల మరణించిన కనగర్తి గ్రామానికి చెందిన సోలుపటి శ్రీనివాస్ రెడ్డి, పురుసాని తిరుపతి, వట్టిమల్ల గ్రామానికి చెందిన దాదే ముత్తవ్వ, జెట్టి రాజయ్య, మామిడిపల్లి గ్రామానికి చెందిన బడుగు కిరణ్ కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఆది శ్రీనివాస్ వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, నాయకులు కచ్చకాయల ఎల్లయ్య, చేపూరి గంగాధర్, పెంతల శ్రీనివాస్, మానక సత్యం, బందెల సదానందం, ఆజిమ్, మల్యాల మనోజ్, కర్ల రాజేశం, నాగండ్ల భూమేశ్, లవన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



**చందుర్తి, ప్రజానావ:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన లక్కె పద్మను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. అలాగే ఇటీవల మృతి చెందిన మర్రిగడ్డ గ్రామానికి చెందిన కత్తి భూమయ్య, పుల్లూరి ముత్తయ్య , బండ రంజిత్, పన్యాల రామచంద్రారెడ్డి, సంకోజి బాలలింగం, వాసం లస్మవ్వ, చందుర్తి మండల కేంద్రానికి చెందిన బత్తుల ముత్తయ్య కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మాజీ మంత్రి పుష్పలీల**



**నాంపల్లి, ప్రజానావ:** హైదరాబాద్‌ను బేస్ చేసుకుని బీజేపీ కుట్రలు పన్నుతోందని, అల్లర్లు సృష్టించాలనుకుంటోందని మాజీమంత్రి పుష్పలీల అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్ పుష్పలీల మాట్లాడారు. విద్యుత్ కొనుగోళ్ల స్కామ్‌లో అరెస్ట్ చేస్తారని మాజీ సీఎం కేసీఆర్ భయపడుతున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత తనకు భయం అవుతుందని జైల్లో ఏడ్చారని బీఆర్ఎస్ నేతలే చెబుతున్నారని పుష్పలీల అన్నారు. దమ్ముంటే ఈవీఎంలను తీసేసి ఎన్నికలకు వెళ్లాలని రాహుల్ గాంధీ చెప్పారని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆ ధైర్యం లేదని చెప్పారు. ఈవీఎంలు సరికాదని ఎలాన్ మస్క్ కూడా చెప్పారని అన్నారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి తమ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నాయని పుష్పలీల చెప్పారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తమ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**ముస్తాబాద్, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మొరాయిపల్లి గ్రామంలో ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు తీసుకెళ్తున్న క్రమంలో ముస్తాబాద్‌కు చెందిన మోతే రాజును సోమవారం ఎస్సై శేఖర్ రెడ్డి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు ఆటోను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# యువకుడి ఆత్మహత్య

**రంగారెడ్డి, ప్రజానావ:** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం దారుణం చోటుచేసుకుంది. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని ఓయో హోటల్ ఆరో అంతస్తు పై నుంచి సాయి అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడిని ఏపీలోని అనంతపురం జిల్లా వాసిగా గుర్తించారు. యువకుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# కూలిన కట్టమైసమ్మ గుడి ప్రహరీ

**నలుగురికి గాయాలు**



**ఖైరతాబాద్, ప్రజానావ:** అకాల వర్షంతో జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్ నగర్ లోని లోతట్టు ప్రాంతమైన బాలిరెడ్డి నగర్ లో సోమవారం భారీగా వరద నీరు చేరింది. దీంతో కట్ట మైసమ్మ అమ్మవారి గుడి ప్రహరీ కూలి నలుగురు గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ గాయపడ్డ వారిని పరామర్శించారు. వరద నీరుతో నిర్మాణం లో ఉన్న రోడ్డు మొత్తం రాళ్ళు తేలడం వల్ల నడవడానికి కూడా ఇబ్బంది కరంగా మారిందని బస్తీ వాసులు కార్పొరేటర్‌కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాలిరెడ్డి నగర్ రోడ్డు గురించి జీహెచ్‌ఎంసీ అధికారులు, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతితో బస్తీ వాసుల ఎదుట ఫోన్ మాట్లాడి తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు పూర్తి చేయాలని కోరారు.



# డ్రగ్స్ తీసుకుంటూ అడ్డంగా దొరికిన డీజే సిద్దార్థ్

**ఖైరతాబాద్, ప్రజానావ:** మాదాపూర్, గచ్చిబౌలి పబ్బుల్లో డీజే సిద్దార్థ్ డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. కొంతకాలంగా సిద్దార్థ్‌పై నిఘా ఉంచిన పోలీసులు.. అతను ఎవరెవరిని కలుస్తున్నాడో వాళ్లందిరినీ పిలిచి విచారించారు. పట్టుబడిన వారిలో 16 మందికి టెస్టులు నిర్వహించగా, 12 మంది డ్రగ్స్ తీసుకున్నట్టు పోలీసులు నిర్ధారించగా, డీజే సిద్దార్థ కూడా ఒకడు. వీరందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు పేర్కొన్నారు.



# నగరవాసులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక సూచన

**జూబ్లీహిల్స్, ప్రజానావ:** హైదరాబాద్‌లోని మాదాపూర్, గచ్చిబౌలి, దుర్గం చెరువు, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, అమీర్‌పేట్, పంజాగుట్ట, యూసుఫ్‌గూడ, బేగంపేట్‌తో పాటు పలు చోట్ల భారీ వర్షం కురుస్తోం ది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో కురుస్తోన్న భారీ వర్షాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను అడిగి తాజా పరిస్థితుల గురించి అధి కారులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక సూచనలు చేశారు. భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ, డీఆర్‌ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ప్రజలు అత్యవ రసమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావొద్దని ఆయన సూచించారు.




# కేబుల్ బ్రిడ్జిపై ఆత్మహత్యాయత్నం

**• కాపాడి ఆస్పత్రికి తరలించిన ట్రాఫిక్ పోలీసులు**

**ఖైరతాబాద్, ప్రజానావ:** కేబుల్ బ్రిడ్జిపై నుంచి దుర్గం చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించిన ఓ మహిళను మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు కాపాడారు. పోలీసుల కథనం ప్రకారం.. ఓ మహిళ (25) కేబుల్ బ్రిడ్జిపై అనుమానస్పదంగా తిరుగుతుండడంతో పోలీసులు అనుమానం వచ్చి అదుపులోకి తీసుకున్నారు. అప్పటికే మహిళ నిద్రమత్తు ట్యాబ్లెట్లు వేసుకుంది. దుర్గం చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకునేందుకు కేబుల్ బ్రిడ్జిపైకి వచ్చింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు మహిళను వెంటనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. మహిళకు సంబంధించిన వారు నగరంలో ఎవరైనా ఉన్నారా అనే కోణంలో మాదాపూర్ పోలీసులు విచారణ చేస్తున్నారు.



# పుష్ప-2 వాయిదా తప్పదా ?

పాన్ ఇండియా, గ్లోబల్ మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మోస్ట్ అవెయిటెడ్ టాలీవుడ్ సినిమా పుష్ప ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సీక్వెల్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 15న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే కొన్ని రోజులుగా సినిమా విడుదల వాయిదా పడుతుందంటూ వార్తలు షికార్లు చేస్తున్నాయి. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమాకు సంబంధించిన చాలా వర్క్ పెండింగ్‌లో ఉండటమే వాయిదాకు కారణమని టాక్ నడుస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇటీవలే లాంచ్ చేసిన కపుల్ సాంగ్ సూసేకి పాట తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. యూట్యూబ్‌లో 100 మిలియన్లకుపైగా వ్యూస్, 1.67 మిలియన్లకుపైగా లైక్స్‌లో నంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్‌లో నిలిచిందని తెలిసిందే. దీంతో పాటు ఫస్ట్ సింగిల్ పుష్ప పుష్ప సాంగ్ కూడా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# కల్కిలో భైరవ యాంథమ్ పుల్ వీడియో విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నాగ్ అశ్విన్ కాంబోలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'కల్కి ఏడీ 2898 సినిమా ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా యూట్యూబ్‌లో దూసుకుపోతున్నాయి. ఇప్పుడు తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు. గత శుక్రవారం 'ఇండియా బిగ్గెస్ట్ సాంగ్ రిలీజ్ అయ్యేందుకు సిద్ధంగా ఉంది వేచి ఉండండి అంటూ కల్కి టీమ్ రాసుకోచ్చిన విషయం తెలిసిందే.తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ భైరవ యాంథెమ్ ఫుల్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ఇక ఈ పాటను ప్రముఖ పంజాబీ గాయకుడు, నటుడు దిల్జిత్ దోసంజ్ పాడాడు. సంతోశ్ నారాయణ్ సంగీతం అందించాడు.






# వరుణ్ ఫెయిల్యూర్ హీరో కాదు

## ఎమోషనల్ అయిన భార్య వితిక

వరుణ్ సందేశ్ ఫెయిల్యూర్ హీరో అని కొందరు అనడంపై ఆయన భార్య వితిక ఎమోషనల్ అయ్యారు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చిన వరుణ్ గత 17 ఏళ్లుగా సినిమాలు చేశారని చెప్పుకొచ్చారు. సినిమాలు వద్దనుకుని అన్నీ సర్దుకుని వెళ్తే వాళ్లు ఫెయిల్యూర్. కానీ వరుణ్ మాత్రం చిత్రపరిశ్రమనే నమ్మకుని సినిమాలు చేస్తున్నారని వితిక తెలిపింది. ఏదోక రోజు వితిక హిట్ కొడుతారంటూ వితిక ఎమోషనల్ అయ్యారు. వరుణ్ సందేశ్ హీరోగా నింద అనే సినిమా తెరకెక్కుతుంది. ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజేష్ జగన్నాథం నిర్మాతగా, దర్శకుడిగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను 2024 జూన్ 21వ తేదీన రిలీజ్ చేయనున్నారు. మూవీ ప్రమోషన్ లో భాగంగా మేకర్స్ ఆదివారం రోజున ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వితిక కూడా హాజరయ్యారు. నింద సినిమాలో శ్రేయారాణి, ఆనీ, క్యూ మధు హీరోయిన్లుగా నటిస్తోన్నారు. తనికెళ్ల భరణి, భద్రమ్, సూర్య, చత్రపతి శేఖర్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన హ్యాపీడేస్ సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోగా ఎంట్రీ ఇచ్చాడు వరుణ్ సందేశ్. ఆ తరువాత కొత్త బంగారులోకం, ఏమైంది ఈవేళ, చమ్మక్ చల్లో వంటి చిత్రాలు మంచి హీరోగా నిలబెట్టాయి. ఆ తరువాత కథల ఎంపికలో జాగ్రత్తగా వ్యవహరించడంతో చాలా ఫెయిల్యూర్స్ వచ్చాయి.




# మల్టీస్టారర్ మూవీలో నాగశౌర్య

త్వరలోనే ఒక పెద్ద మల్టీ స్టారర్ సినిమా ప్రారంభం కానుంది అని తెలుస్తోంది. ఇందులో మలయాళం సూపర్ స్టార్ దుల్కర్ సల్మాన్, తెలుగు నటుడు నాగశౌర్యలతో పాటుగా రష్మిక మందన్న కూడా ప్రధాన పాత్రలో ఒక మల్టి స్టారర్ సినిమా మొదలవబోతోంది అని, ఈ సినిమాని ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారని తెలుస్తోంది. ఈ సినిమాకి దర్శకుడిగా ఒక యువకుడు రవి అనే అనే ఒక యువకుడు పరిచయం అవుతున్నట్టుగా సమాచారం. రవి ఇంతకు ముందు దర్శకుడు పరశురామ్ దగ్గర ఒక సినిమాకి పని చేసినట్టుగా తెలుస్తోంది. అతని ఒక కొత్త కథని రాసుకొని అది దుల్కర్ సల్మాన్ కి వినిపించినట్టుగా తెలుస్తోంది. దుల్కర్ కి ఆ కథ నచ్చి వెంటనే ఆ సినిమా చేద్దామని చెప్పారని, ఆ తరువాత నాగ శౌర్య కూడా అందులో ఒక ప్రధాన పాత్రలో కనపడతారని, వీరికి తోడుగా నేషనల్ క్రష్ రష్మిక మందన్న కూడా ఇంకో ప్రధాన పాత్రలో కనిపించబోతోంది తెలిసింది. కథ వినగానే పైన చెప్పిన నటీనటులు ఎంతో ఆసక్తికాగా ఈ సినిమా చెయ్యాలన్న కుతూహలం కనబరిచారని తెలుస్తోంది. వీరితో పాటుగా ఇందులో ఇంకొక కథానాయిక కూడా ఉంటుందని, అలాగే ప్రముఖ క్యారెక్టర్ నటులు రమ్య కృష్ణ, సత్య రాజ్, రావు రమేష్ లతో పాటు ఇంకా ప్రముఖ క్యారెక్టర్ నటులు ఇందులో ఉంటారని తెలుస్తోంది.



# థాయిలాండ్ బయలుదేరిన దేవర

జూ.ఎన్టీఆర్ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. 'దేవర' సినిమా కీలక షెడ్యూల్‌ను గోవాలో పూర్తి చేసుకుని ఇటీవల హైదరాబాద్ చేరుకున్నారు. సోమవారం తాజా షెడ్యూల్ కోసం థాయిలాండ్ పయనమయ్యారు. అక్కడ ఓ పాట, కీలక సన్నివేశాలు చిత్రీకరణ చేయనున్నారని సమాచారం. ఆయనతో పాటు భార్య లక్ష్మీ ప్రణతి, పిల్లలు కూడా వెళ్లారు. ఆదివారం సాయంత్రం కథానాయిక జాన్వీకపూర్ కూడా థాయ్‌ల్యాండ్‌కు బయలుదేరారు. ఎయిర్‌పోర్ట్‌కి వెళ్తున్న ఈ ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అభిమానులు ఆ వీడియోలను షేర్ చేస్తున్నారు. అయితే షూటింగ్‌తోపాటు తన కుటుంబంతో సరదాగా గడపడానికి కూడా ట్రిప్ వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. సరైన హిట్ కోసం కొరటాల శివ శాయశక్తులు ప్రయత్నాలు చేస్తున్నారు.

పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని సుధాకర్ మిక్కిలినేని, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్నా రు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రుతీ మరాఠే, ప్రకాశరాజ్, మురళీశర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మొదటి భాగాన్ని సెప్టెంబర్ 27న వి దుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# కత్తిలా దూసుకు వస్తున్న ప్రీతి ముకుందన్

కొత్త సినిమా హీరోయిన్ల జాబితాలో ఇప్పుడు ముకుంద కూడా చేరింది. ప్రస్తుతం మలయాళ సినీ ఇండస్ట్రీలో అనశ్వర రాజన్, మమితా బైజు.. కన్నడ నాట రుక్మిణీ వసంత్ , సప్తమి గౌడ వంటి నవ కథానాయికలు వరుస చిత్రాలతో దుమ్ము రేపుతున్నారు. అదే కోవలో బాలీవుడ్‌లో రష్మిక , కృతి సనన్ , తమిళంలో ఇవానా, ప్రియాంక మోహన్ కుర్రకారు కలల రాణులుగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలుగు నాట అయేషా ఖాన్ , ప్రీతి ముకుందన్ ఆ జాబితాలో చేరారు. ఇప్పటికే అయేషా ఖాన్ పాత్రతో సంబంధం లేకుం డా ఐటం సాంగ్స్, చిన్న క్యారెక్టర్స్‌తో తెలుగులో అర డజన్ చిత్రాల వరకు చేస్తుండగా.. రీసెంట్‌గా వచ్చిన ఓం భీం భుష్ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన ప్రీతి ముకుందన్ క్రమంగా వరుస ఛాన్సులను దక్కించుకుంటూ అగ్ర స్థానానికి చేరేలా కనిపిస్తోంది. తాజాగా అమె నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం కన్నప్ప నుంచి అమె స్టిల్స్ బయటకి వచ్చాక ఇప్పుడు అందరి దృష్టి ఈ అమ్మడిపై పడింది. గత నెలలో ఈ అమ్మడు తమిళంలో కెవిన్‌తో నటించిన స్టార్ అనే సినిమాతోనూ ఆకట్టుకుని అందరి అటెన్షన్‌ను తన వైపు తిప్పుకుంది. తమిళనాడుకు చెందిన ప్రీతి ముకుందన్ మంచి క్లాసికల్ డ్యాన్సర్. ఇప్పటికే చెన్నై షాపింగ్ మాల్ వంటి చాలా షోరూంస్ ప్రమోషన్స్ కార్యక్రమాలతో తమిళ, తెలుగు నాట బాగా పాపులర్ అయింది. ఈ క్రమంలోనే ఇటీవలే శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీం బుష్ చిత్రంతో హీరోయిన్‌గా ఆరంగేట్రం చేసింది. ఆ వెంటనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పలో అవకాశం దక్కించుకుంది. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయగా అందులో ప్రీతి విజువల్స్ అందరినీ మెస్మరైజ్ చేశాయి. చాలామంది ఇందులో ప్రభాస్ లుక్స్ తర్వాత ఈ అమ్మడి గురించే ఎక్కువగా మాట్లాడు కుంటున్నారంటే అతిశయోక్తి కాదు. దీంతో యూత్ ఎవరీ ప్రీతి అంటూ సెర్చ్ చేస్తున్నారు. ఈ అమ్మడు రాబోవు రోజుల్లో అగ్ర స్థానానికి వెళ్లే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయంటూ కామెంట్స్ చేస్తున్నారు.



# ప్రభుత్వ రంగ సంస్థలను ఆదుకోవాలి

**మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలాచారి**



**నిర్మల్, ప్రజానావ:** నిరుద్యోగ యువతను బిజెపి నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్రమాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి ఆగ్రహం వ్యక్తం చేశారు. మూతపడ్డ పలు సంస్థల పునరుద్ధరణ కోసం నోరుమెదపని వారికి రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బీజేపీ పాలనలో దేశంలో నిరుద్యోగం ఎంత పెరిగిందో.. ఉద్యోగాలు లేక యువత ఎంత బాధ పడుతున్నారో తెలుసు కోవాలని అన్నారు. సీసీఐ సహా అన్ని సంస్థలను వెంటనే తెరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ నేతలకు దమ్ముంటే కేంద్రంతో దీనిపై పోరాడాలని అన్నారు. కేంద్రం ఇప్పటికే అనేక సంస్థలను ప్రైవేట్‌కు అమ్మేసిందని, దీంతో వేల మంది రోడ్డున పడ్డారని చెప్పారు. ఇప్పుడు ఎల్ఐసీ సహా అనేక కంపెనీల వాటాలను అమ్మకానికి పెట్టిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వివాక స్టీల్‌పై త్వరగా తేల్చాలని అన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చేస్తున్నదని వెల్లడించారు. విచ్చలవిడిగా ప్రభుత్వరంగ సంస్థలు అమ్మడం వల్ల దాదాపు రెండున్నర లక్షల మంది ఉద్యోగాలను కోల్పోయారు. ఆ కుటుంబాలకు బీజేపీ నేతలు సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీ సర్కారుపై ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు. బీజేపీ నాయకులకు తెలంగాణలో ఉద్యోగ అవకాశాలు.. నోటిఫికేషన్ల గురించి మాట్లాడే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ఇదిలావుంటే ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాల కోరారు. దీంతో గ్రామాల్లో ఉపాధి కూలీలకు నిరంతరాయంగా పనులు దక్కుతాయన్నారు. అలాగే వ్యవసాయ పనులు కూడా చురుకుగా సాగుతాయన్నారు. ఉత్తుత్తి పనులకు ఇక చెక్ పడగలదన్నారు. వ్యవసాయ రంగంలో కూలీలు దొరక్క రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉపాధి హామీ పథకం కూలీలను వ్యవసాయ రంగం వైపు మళ్లిస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. 25శాతం చెల్లింపులు, ప్రభుత్వం 75శాతం చెల్లింపులు జరిపేలా ఒక విధానాన్ని తీసుకువస్తే వ్యవసాయం ఎంతో లాభదాయకం అవుతుందన్నారు. కౌలురైతులకు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు అందించాలన్నారు. రైతులు వ్యాపారులుగా ఆలోచించాలన్నారు. ఇందుకు గ్రామాల్లో వ్యవసాయ ఉత్పత్తుల రూపాంతరానికి చిన్నచిన్న యూనిట్ల ఏర్పాటుకు రైతులు కృషి చేయాలన్నారు. ఇజ్రాయిల్, వియత్నం వంటి దేశాల్లో పద్ధతులు ఇక్కడ రైతులు అవలంభించాలన్నారు. రైతులకు ప్రకృతి వ్యవసాయమే లాభదాయకమని ఆ దిశగా రైతులు చర్యలు చేపట్టాలన్నారు. గోవుల మూత్రంతో జీవామృతం తయారు చేసుకుని పంటలు పండించుకోవాలన్నారు.

# రుణమాఫీ కోసం తీవ్ర కసరత్తు

## ఆదాయం కోసం నానా తంటాలు
## భూముల విలువ పెంపుతో రాబడి




**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేయాలని భావిస్తున్న తెలంగాణ సర్కారు ఆ దిశగా తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇందుకోసం సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే పలుసమీక్షలు చేసి నిధుల సమీకరణపై దృష్టి సారించారు. ఇప్పటికే అధికారులు బ్యాంకర్లతో మాట్లాడి రెండు లక్షల రూపాయల రుణం తీసుకున్న వారి జాబితాను తెప్పించుకున్నారు. మొత్తం ఎంత మంది ఉన్నారు. రుణమాఫీ చేయాలంటే ఎంత ఖర్చు అవుతుందనే అంచనాల్లో బిజీగా ఉన్నారు. రెండు మూడు రోజుల్లోనే ఈ ప్రక్రియ కొలిక్కిరానుంది. అనంతరం ఆ జాబితాను ముందు ఉంచుకొని అసలు లబ్ధిదారుల జాబితను సిద్ధం చేయనున్నారు. 2 లక్షల రుణమాఫీ కోసం విధివిధానాలు ఖరారు చేస్తూనే నిధుల వేట ముమ్మరం చేసింది. అందుబాటులో ఉన్న అన్ని అంశాలను పరిశీలించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు రకరకాల ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. రుణమాఫీ నిజంగా అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటి వరకు రైతు బంధు ఇచ్చినట్టు అన్న వర్గాలు రుణమాఫీ చేయొద్దనే ఆలోచన ఉంది. అందుకే అర్హులను గుర్తించేందుకు చేపట్టాల్సిన వడపోత ప్రక్రియను ఖరారు చేయనుంది. పంట రుణమాఫీ అంశంపై ఈ వారంలోనే కీలకమైన మంత్రివర్గం సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ భేటీలో రుణమాఫీ అర్హతకు సంబంధించిన విధివిధానాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆలోచనతో ఉంది. ఆ దిశగా ప్రయత్నిస్తున్న అధికారులు అర్హుల జాబితాలో పాస్‌బుక్, రేషన్ కార్డును పరిశీలిస్తున్నారు. ఇవి ఉన్న వాళ్లనే పరిగణలోకి తీసుకొని రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని యోచిస్తున్నారట. గతంలో రైతు బంధు ఉచ్చినట్టు ప్రజాప్రతినిధులు, ఐటీ చెల్లించే ఉద్యోగులకు రుణమాఫీ నుంచి తప్పించాలని చూస్తున్నారు. ఇప్పటికే రైతు బంధు పొందుతున్న వారిలో ఆరు లక్షల మందికి పట్టాదారు పాస్‌పుస్తకాలు లేవు. అలాంటి వారిని తప్పిస్తే రుణగ్రస్తుల సంఖ్య భారీగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు రేషన్ కార్డును కూడా నిబంధనల్లో పడితే ఈ సంఖ్య చాలా వరకు తగ్గుతుందని అంటున్నారు. ఐటీ చెల్లించే వాళ్లు, ప్రజాప్రతినిధులను తప్పిస్తే కూడా రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్య 40 లక్షలకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఇలా నిజంగా అవసరం ఉన్న వాళ్లకే రుణమాఫీ చేయాలని అలాంటి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వ ఆలోచనగా ఉంది. మరోవైపు చేస్తున్న రుణమాఫీ దశల వారీగా చేస్తారనే ప్రచారం నడుస్తోంది. ఆగస్టు 15 ప్రారంభించే రుణాఫీ ప్రక్రియలో మొదటి దశలో 50 వేలు, రెండో దశలో 75 వేలు, మూడో దశలో లక్ష తర్వాత రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని భావిస్తున్నారు. తెలంగాణలోని దాదాపు 70 శాతం రైతులకు లక్ష లోపే రుణం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ముందుగా వీళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని తర్వాత మిగతా వారికి రుణమాఫీ చేయాలని చూస్తున్నారు. ఆగస్టులో రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం అక్కడకు నెలరోజుల్లో రైతు భరోసా నిధులు విడుదల చేయాలి. వాటితోపటు రైతు బీమా, పంటల బీమాను కూడా చెల్లించాలి. దీంతో ఈ నాలుగు పథకాల కోసం 50 వేల కోట్లు సమీకరించాలి. ఇది ప్రభుత్వానికి పెద్ద పరీక్షగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వం ఆలోచిస్తున్న రూల్స్ ప్రకారం రుణమాఫీ కోసం 35వేల కోట్లు, రైతు భరోసారుక పదివేల కోట్లకుపైగా బీమా పథకాల కోసం నాలుగు వేల కోట్లు అవసరం అవుతాయి. నాలుగు పథకాల కోసం నిధులు సమీకరణ ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారుతోంది. వివిధ రాష్టాల్లో, కేంద్రం పెట్టిన రూల్స్ ప్రకారం లబ్దిదారుల సంఖ్యను తగ్గించుకోవడం ఒక మార్గమైతే... రైతుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చుకోవడం మరో మార్గం. వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములు తాకట్టుపెట్టి రుణాలు తెచ్చుకోవడంపై కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు సమాచరం. మొత్తంగా ఇచ్చిన హామీ కోసం భూముల ధరుల పెంచబోతున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ల చార్జీలు పెరగనున్నాయి. అలాగే ఆదాయ మార్గాలపై దృష్టి సారించారు. అయితే కిలో రూపాయి లాంటి పథకాల జోలికి మాత్రం వెళ్లడం లేదు.

# వానాకాలంలో ఎండాకాలం

- నైరుతి ప్రవేశించినా తగ్గని ఎండల తీవ్రత
- పెరుగుతున్న కరెంట్ వినియోగం



**హైదరాబాద్, ప్రజానావ:** కాలం కాని కాలం దాపురించింది. రుతుపవనాలు ప్రవేశించి పదిరోజులు దాటినా ఇంకా ఎండలు మళ్లీ దంచి కొడుతున్నాయి. నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలకు తోడు ఉక్కపోత ఆందోళనకు గురి చేస్తోంది. సాయంత్రం వేళలో అక్కడక్కడా చిరుజల్లులు పడినా ఆ తర్వాత భరించలేని ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దీంతో కరెంట్ వినియోగం కూడా పెరుగుతోంది. ఎసిలు లేనిదే పట్టణ ప్రజలు ఉండలేకపోతున్నారు. ఆంధ్రాలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఉభయగోదావరి జిల్లాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. అక్కడ మధ్యాహ్నం వేళలో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. కొన్ని జిల్లాలో విత్తిన పత్తిగింజలు మొలకెత్తాయి. ఆ తర్వాత ఆశించిన మేర వానలు లేకపోవడంతో పత్తి మొలకలు వాడిపోతున్నాయి. జూన్ రెండు లేదా మూడో వారంలో వర్షాలు కురవాల్సి ఉండగా ఇప్పటి వరకు వరుణుడు కరుణించలేదు. వర్షాకాలం ప్రవేశించినప్పటికీ ఎండ కాలం తలపిస్తుండడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రైతులు దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్నప్పటికీ ఎండల తీవ్రత ధాటికి చేన్లు పొడిబారి పోయాయి. వర్షం పడితే కానీ దున్ని విత్తనాలు నాటుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఎండల తీవ్రతకు జనం ఉక్కపోతతో ఆగమాగం అవుతున్నారు. అప్పుడప్పుడు వాతావరణంలో మార్పు చోటుచేసుకుని చల్లబడుతున్నప్పటికీ రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉంటున్నాయి. వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో వర్షాలు కురుస్తాయని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది. పూర్తి స్థాయి వర్షాలు పడే వరకు రైతులు తొందర పడకుండా విత్తనాలు నాటొద్దని అధికారులు సూచించారు. అయినప్పటికీ కొన్నిచోట్ల రైతులు విత్తనాలు నాటుకుంటున్నారు. ఇప్పటికీ ఆశించిన మేర వానలు పడలేదు. రెండు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.

# స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు!

- జనసేనకు డిప్యూటీ స్పీకర్ పదవి
- త్వరలోనే అధికారిక ప్రకటన
- రఘురామకృష్ణ నిరాశ మిగిలేనా
- అసెంబ్లీ సమావేశాలకు సర్కార్ సిద్ధం
- ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక



**అమరావతి, ప్రజానావ:** ఏపీ శాసనసభ స్పీకర్ పదవి మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్న పాత్రుడికి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ముఖ్య మంత్రి చంద్రబాబు ఆయన పేరును ఖరారు చేసినట్లు తెలుస్తున్నది. జనసేనకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వనున్నారు. ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటికే సీఎం, మంత్రివర్గం ప్రమాణస్వీకారం. మంత్రులకు శాఖల కేటాయింపు పూర్తి కాగా ఇప్పుడు స్పీకర్ ఎన్నికపై కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ స్పీకర్ పదవిని కూడా దాదాపు ఖరారు అయినట్టుగా తెలుస్తోంది. స్పీకర్‌గా ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు ని ఎంపిక చేయగా.. ఇక డిప్యూటీ స్పీకర్ పదవి జనసేనకు దక్కే అవకాశం ఉంది. డిప్యూటీ స్పీకర్ పదవి కోసం జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి పేరును పరిశీలిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ చీఫ్ విప్‌గా ధూళిపాళ్ల నరేంద్రను నియమించే ఛాన్స్ ఉందంటున్నారు. త్వరలోనే వీటిపై అధికారిక ప్రకటన ఉంటుందని చెబుతున్నారు.

### స్పీకర్ రేసులో పలువురి పేర్లు

ఈ నెల 19న ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఆ రోజు ఎమ్మెల్యేలంతా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించేందుకు సభలో సీనియర్ ఎమ్మెల్యేను ప్రోటెం స్పీకర్‌గా ఎన్నుకుంటారు. అయితే రేపు స్పీకర్ పదవిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మొదటి నుంచి స్పీకర్ రేసులో అయ్యన్నపాత్రుడు, నక్కా ఆనందబాబు, కళా వెంకట్రావు పేర్లు వినిపించాయి. జనసేన ఎమ్మెల్యేలు లోకం మాధవి, పంతం నానాజీలలో ఒకరిని డిప్యూటీ స్పీకర్‌గా నియమిస్తారని తెలుస్తోంది. దీనిపై జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని సమాచారం. సీఎం చంద్రబాబు గత ఐదేళ్లుగా పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తుంచుకొని అయ్యన్నపాత్రుడు వైపే మొగ్గుచూపినట్టుగా భావిస్తున్నారు. మరోవైపు చాలా కాలంగా వినిపిస్తున్న రఘురామకు ఏ పదవి ఇస్తారన్న చర్చ మొదలైంది. మంత్రివర్గంలో క్షత్రియ సామాజిక వర్గానికి చోటు దక్కలేదు కాబట్టి, టీటీడీ ఛైర్మెన్ పదవిని ఈ సామాజిక వర్గానికి ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ రేసులో అశోక్ గజపతిరాజు, రఘురామ పేర్లు వినిపిస్తున్నాయి. స్పీకర్ పదవిపై ఆశలు పెట్టుకున్న రఘురామకు చంద్రబాబు ఏ రకమైన న్యాయం చేస్తారో రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# ఫర్నిచర్ ఇంట్లో పెట్టుకోవడం దారుణం

- ఒప్పుకుంటే తప్పు ఒప్పవుతుందా?
- జగన్‌పై దేవినేని ఉమా ధ్వజం




**అమరావతి, ప్రజానావ:** కోట్ల రూపాయల ఫర్నిచర్‌ను మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఇంట్లో పెట్టుకోవడం పెద్ద ఎత్తున విమర్శలకు దారి తీస్తోంది. విపక్ష నేతలు దీనిపై విరుచుకు పడుతున్నారు. ఇంట్లో మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్‌ను వేధించిన కర్మఫలం మాజీ సీఎం జగన్ రెడ్డిని వెంటాడుతోందని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. సోమవా రం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కోట్ల రూపాయల ఫర్నిచర్ ఇంట్లో పెట్టుకోవడం దారుణమన్నారు. ఒప్పుకుం టే తప్పు ఒప్పవుతుందా? అని దేవినేని ఉమ ప్రశ్నించారు. దొరికిపోయాక ఫర్నిచర్ ఇస్తాం.. రేటు కడతాం.. అంటే నాడు ఒప్పుకోని చట్టం నేడు ఎలా ఒప్పుకుంటుందని నిలదీశారు. ఫర్నిచర్‌కు కక్కుర్తి పడ్డ వాళ్ళు గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఏ విధంగా లూటీ చేశారో అర్థమవుతుందని దేవినేని ఉమ అన్నారు.

# జగన్ ఇంటికి ప్రైవేట్ సెక్యూరిటీ!

- హైదరాబాద్ కూల్చివేతలతో తాడేపల్లిలో అలెర్ట్
- భద్రత కోసం సెక్యూరిటీ పెంచుకున్న జగన్
- పహరా కాస్తున్న 30 మంది సెక్యూరిటీ గార్డులు

**తాడేపల్లి, ప్రజానావ:** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ నివాసం ఉంటున్న తాడేపల్లిలోని ఇంటి దగ్గర ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నారు. హైదరాబాద్ లోటస్ పాండ్‌లోని ఇంటి ఎదుట ఆక్రమణల తొలగింపు తర్వాత.. తాడేపల్లిలోని ఇంటి విషయంలో ఈ కీలక నిర్ణయం తీసుకు న్నట్లు వార్తలు వస్తున్నాయి. సీఎం హోదాలో ఇప్పటి వరకు హైదరాబాద్ లోటస్ పాండ్ ఇంటికి సైతం ఏపీ సర్కార్ సెక్యూరిటీ ఇచ్చింది. అదే విధంగా తాడేపల్లిలోని తన క్యాంప్ ఆఫీసుగా ఉన్న ఇంటికి కూడా ప్రభుత్వ సెక్యూరిటీ ఉండేది. జగన్ ఓడిపోయిన తర్వాత.. ఆ సెక్యూరిటీని తగ్గించింది. జగన్ ఇప్పుడు కేవలం ఎమ్మెల్యే మాత్రమే కావటం.. ప్రతిపక్ష హోదా కూడా లేకపోవ టంతో.. నిబంధనల ప్రకారం ఎమ్మెల్యేకు ఉండాల్సిన భద్ర తను మాత్రమే ఏపీలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఇస్తుంది. ఈ క్రమంలోనే తాడేపల్లిలోని ఇంటి దగ్గర భద్రత కోసం ప్రైవేట్ ఏజెన్సీకి చెందిన 30 మంది సెక్యూరిటీ గార్డులను నియమించుకు న్నట్లు సమాచారం. ఈ మేరకు సోమవారం ఉదయం ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బం ది.. తాడేపల్లిలోని జగన్ ఇంట్లోకి వెళుతున్న వీడియో వైరల్ అయ్యింది. ఈ విషయాన్ని జాతీయ పత్రిక ప్రతినిధి ఎక్స్ లో పోస్టు చేయటంతో వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే విజయవాడ తాడేపల్లిలోని జగన్ ఇంటి ఎదుట ఉన్న రోడ్డు పై రాకపోకలను పునరుద్ధరించటం జరిగింది. అదే విధం గా సీఎంగా ఉన్నప్పుడు ఉన్న సెక్యూరిటీని తగ్గించటం జరి గింది. దీంతో తన భద్రత కోసం ప్రైవేట్ సెక్యూరిటీని జగన్ నియమించుకుంటున్నారు.



www.prajanaava.in | హైదరాబాద్ మంగళవారం, జూన్ 18, 2024 | ప్రజానావ ప్రతి అక్షరం జనం కోసం..





# బీచ్‌లో సేదతీరిన టీమిండియా ఆటగాళ్లు

సెయింట్ లూసియా: టీ20 ప్రపంచకప్ 2024లో హ్యాట్రిక్ విజయాలతో సూపర్-8కు అర్హత సాధించిన టీమిండియా.. తొలి మ్యాచ్‌ను అఫ్గానిస్థాన్‌తో ఆడనుంది. జూన్ 20న బార్బోడస్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. లీగ్ దశలో ఐర్లాండ్, పాకిస్థాన్, అమెరికాను ఓడించిన టీమిండియా గ్రూప్-ఏ టాపర్‌గా సూపర్-8లోకి అడుగుపెట్టింది. అస్థిర బౌన్స్, పేస్‌తో పాటు అనూహ్య స్పిన్‌తో ఈ వికెట్‌పై బ్యాటింగ్ చేసేందుకు తెగ కష్టపడింది. బౌలర్ల అసాధారణ ప్రదర్శనతో విజయాలు సాధించింది. సూపర్ 8 మ్యాచ్‌లు వెస్టిండీస్ వేదికగా జరగనున్నాయి. అక్కడి పిచ్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉండనున్నాయి. మరో మూడు రోజుల్లో బంగ్లాదేశ్‌తో టీమిండియా తొలి సూపర్-8 మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ వేదిక అయిన బార్బోడస్‌కు ఆదివారమే చేరుకున్న టీమిండియా.. ప్రాక్టీస్ చేయకుండా అక్కడి బీచ్‌ల్లో సేదతీరుతుంది. ప్రత్యర్థి అఫ్గానిస్థాన్ అన్న అలసత్వమో.. లేక వెస్టిండీస్ పిచ్‌లపై అవగాహన ఉందనే ధీమానో తెలియదు కానీ.. ప్రాక్టీస్ మానేసి బీచ్‌లో వాలీబాల్ ఆడింది. ఇందుకు సంబంధిం చిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. జట్టులోని ఆటగాళ్లు ఇరు జట్లుగా విడిపోయి బీచ్ వాలీబాల్ ఆడారు. విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్, రింకూ సింగ్, యశస్వి జైస్వాల్ తమ సిక్స్ ప్యాక్ బాడీలను ప్రదర్శించగా.. శివమ్ దూబే, సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్, ఖలీల్ అహ్మద్ టీషర్ట్స్‌తో ఆడారు. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్‌లు ఈ బీచ్ వాలీబాల్ గేమ్‌కు దూరంగా ఉన్నారు. ప్రాక్టీస్ మానేసి బీచ్ వాలీబాల్ ఆడటంపై ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాత్రం టీమిండియా ఆటగాళ్లను సమర్థిస్తున్నారు. రిఫ్రెష్‌మెంట్ కోసం ఆటగాళ్లు సరదాగా గడపడం ముఖ్యమని, ఇదంతా ట్రైనింగ్‌లో భాగమేనని గుర్తు చేస్తున్నారు.

# టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా సఫారీ చిరుత!



ముంబై: టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా సౌతాఫ్రికా దిగ్గజం జాంటీ రోడ్స్‌ను నియమించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవి కాలం టీ20 ప్రపంచకప్ 2024తో ముగియనున్నది. హెడ్ కోచ్‌గా కొనసాగేందుకు రాహుల్ ద్రవిడ్ సుముఖంగా లేకపోవడంతో గత 'మే'లోనే బీసీసీఐ కొత్త కోచ్ ఎంపిక ప్రక్రియను మొదలుపెట్టింది. ఈ క్రమంలోనే హెడ్ కోచ్ పదవి కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. దరఖాస్తుల గడవు ముగిసి నెల రోజులు అవుతున్నా.. హెడ్ కోచ్ నియామకంపై మాత్రం బీసీసీఐ ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. మరోవైపు ఐపీఎల్ 2024 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను ఛాంపియన్‌గా నిలబెట్టిన ఆ జట్టు మెంటార్ గౌతమ్ గంభీర్.. టీమిండియా హెడ్ కోచ్‌గా ఎంపికైనట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. టీ20 ప్రపంచకప్ 2024 ముగిసిన వెంటనే బీసీసీఐ అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది.

## టీమ్ రెడీ చేసుకుంటున్న గంభీర్

ఇక గంభీర్ తన కోచింగ్ టీమ్‌ను రెడీ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. తనకు అత్యంత సన్నిహితుడైన జాంటీ రోడ్స్‌ను ఫీల్డింగ్ కోచ్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు 9 ఏళ్ల పాటు ఫీల్డింగ్ కోచ్‌గా సేవలందించిన జాంటీ రోడ్స్.. ప్రస్తుతం లక్నో సూపర్ జెయింట్స్ ఫీల్డింగ్ కోచ్‌గా కొనసాగుతున్నాడు. గౌతమ్ గంభీర్ లక్నోకు మెంటార్‌గా ఉన్న సమయంలోనే అతను ఆ జట్టులో చేరాడు. 2019లో జాంటీ రోడ్స్ టీమిండియా ఫీల్డింగ్ కోచ్ పదవి కోసం దరఖాస్తు చేసుకోగా.. అప్పటి హెడ్ కోచ్ రవిశాస్త్రి తిరస్కరించాడు. అప్పటి ఫీల్డింగ్ కోచ్ ఆర్ శ్రీధర్ కాంట్రాక్ట్‌నే పొడిగించారు. రవి శాస్త్రి అనంతరం రాహుల్ ద్రవిడ్ టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టగా.. అతను తనకు అనుకూలమైన సపోర్ట్ స్టాఫ్‌ను నియమించుకున్నాడు. ఫీల్డింగ్ కోచ్‌గా తెలుగు తేజం టీ దిలీప్, బౌలింగ్ కోచ్‌గా పరాస్ మాంబ్రేను తెచ్చుకున్న ద్రవిడ్.. బ్యాటింగ్ కోచ్‌గా మాత్రం విక్రమ్ రాథోడ్‌ను కొనసాగించాడు.



# చరిత్ర సృష్టించిన ఇంగ్లాండ్!

జర్మని: ప్రతిష్ఠాత్మక యూరో చాంపియన్‌షిప్‌లో మరో సంచలనం నమోదైంది. తొలి నాలుగు మ్యాచుల్లోనే 16 గోల్స్‌తో 48 ఏండ్ల రికార్డు బద్ధలైన చోట.. హ్యారీ కేన్ సారథ్యంలోని ఇంగ్లండ్ చరిత్ర సృష్టించింది. వరుసగా ఐదు విజయాలతో టోర్నీలో కొత్త అధ్యాయం లిఖించింది. సోమవారం సెర్బియాతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 1-0తో జయకేతనం ఎగురవేసింది. దాంతో, 2020 నుంచి యూరో చాంపియన్‌షిప్ నాలుగు సీజన్లలో తొలి మ్యాచ్‌లో గెలుపొందిన జట్టుగా ఇంగ్లిష్ టీమ్ రికార్డు నెలకొల్పింది. తద్వారా యూరో చాంపియన్‌షిప్ చరిత్రలోనే వరుసగా ఐదు విజయాలు సాధించిన తొలి జట్టుగా కొత్త చరిత్రను లిఖించింది.

ఇంగ్లండ్ జట్టు 2020 ఎడిషన్‌లో చెక్ రిపబ్లిక్‌కు చెక్ పెట్టిం ది. ఆ తర్వాతి సీజన్లలో వరుసగా స్కాట్లాం డ్, క్రొయేషియా, స్లోవేకియాలను చిత్తు చేసింది. తాజాగా జర్మనీలో జరుగుతున్న ఎడిషన్‌లో ఇంగ్లండ్ బలమైన సెర్బియాను మట్టికరిపించి సాకర్ పండుగ చరిత్రలోనే అరుదైన రికార్డు ఖాతాలో వేసుకుంది.

# చేతకాలేదని చెప్పండి..



## వర్షం అంటూ సాకులు కాదు పాకిస్తాన్‌పై భారత మాజీ ప్లేయర్ సెహ్వాగ్

ముంబై: టీ20 వరల్డ్ కప్‌లో పేలవ ప్రదర్శనతో తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టిన పాకిస్థాన్‌పై భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ తీవ్రంగా విమర్శించాడు. వర్షం కారణంగా సూపర్-8కు అర్హత సాధించలేదనే సాకులు చెప్పొద్దని మండిపడ్డాడు. వచ్చే ప్రపంచకప్‌లో పాకిస్థాన్ తరఫున బరిలోకి దిగాలనుకుంటే బాబర్ అజామ్ ఆటతీరును మార్చుకోవాలని అన్నాడు. లీగ్ స్టేజ్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడిన పాక్ నాలుగు పాయింట్లతో గ్రూప్-ఏలో మూడో స్థానంలో నిలిచింది. అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్‌లో సూపర్ ఓవర్‌లో పాకిస్థాన్ ఓటమిపాలైంది. తర్వాత భారత్ చేతిలో పరాజయాన్ని చవిచూసింది. అనంతరం కెనడాపై విజయం సాధించి అదృష్టం కోసం ఎదురుచూసింది. అమెరికాపై ఐర్లాండ్ విజయం సాధించాలని, ఆ తర్వాత ఐర్లాండ్‌ను ఓడించి తదుపరి దశకు చేరాలని ఆశించింది. కానీ వర్షం కారణంగా అమెరికా-ఐర్లాండ్ మ్యాచ్ రద్దైంది. దీంతో యూఎస్ఏ అయిదు పాయింట్లతో సూపర్-8కు క్వాలిఫై అయ్యింది. పాక్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

బాబర్ ఆజామ్ కామెంట్స్ పై స్పందించిన ఆయన.. వర్షాన్ని ఎలా నిందిస్తారు? గెలిచినప్పటికీ తదుపరి దశకు వెళ్లే అర్హత పాకిస్థాన్‌కు లేదు. సూపర్-8 స్టేజ్‌లో పరాజయాలు చవిచూస్తారు. అక్కడ సులువైన ప్రత్యర్థి జట్లు లేవు. తొలిసారి ప్రపంచకప్ ఆడుతున్న అమెరికా చేతిలో ఓటమిపాలయ్యారని గుర్తుంచుకోండి. మెగాటోర్నీలో ముందుకు వెళ్లడానికి మీకు అర్హత లేదు. భారత్‌పై 120 పరుగుల లక్ష్యాన్ని కూడా ఛేదించలేకపోయారు. 113 పరుగులే చేసి చేతిలో వికెట్లు కూడా ఉంచుకున్నారు. ఇలాంటి ప్రదర్శనతో వర్షాన్ని నిందిస్తారా? అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు వెళ్లిన తర్వాత బాబార్ అజామ్ సేన తమ ప్రదర్శన గురించి సమీక్షించుకోవాలి. పొట్టి ఫార్మాట్‌లో ముందుకు వెళ్లడానికి ఏం చేయాలో ఆలోచించాలి. ప్రస్తుత పాకిస్థాన జట్టు ఫామ్‌ను చూస్తే.. మంచి వికెట్‌పై ప్రత్యర్థిపై పైచేయి సాధించలేదు. ఇక బాబర్ అజామ్ వచ్చే వరల్డ్ కప్‌లో ఆడాలంటే తన ఆటను మెరుగుపర్చుకోవాలి. టీ20 ఫార్మాట్‌కు సరిపోని బ్యాటర్లు బాబర్‌తో పాటు మరికొంతముంది జట్టు లో ఉన్నారని టీమిండియా మాజీ ప్లేయర్ సెహ్వాగ్ అన్నాడు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116